విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

శుక్రవారం 18 ఏప్రిల్ 2025 8 పేజీలు

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు

- ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు
- జెడ్పీ సమావేశంలో చైర్మన్ పద్మశ్రీ స్పష్టీకరణ

విశాలాంధ్ర ప్రతినిధి - ఏలూరు : ప్రస్తుత వేసవిలో జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అధికారులను ఆదేశించారు. మండలంలో ప్రజా ప్రతినిధుల విష యాల్లో ప్రోటోకాల్ పాటించకపోతే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏలూరులోని జిల్లా పరిషత్ సమావేశపు హాలులో గురువారం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఘంటా పద్మశ్రీ అధ్యక్షత వహించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్,

ఎమ్మెల్యేలు ఆరిమిల్లి రాధాకృష్ణ, చిర్రి బాలరాజు, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, జెడ్పిటిసిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, పలువురు జెడ్పిటీసీలు తమ ప్రాంతాలలోని కొన్ని గ్రామాలలో త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవా లని కోరారు. ఈ విషయంపై చైర్ పర్సన్ స్పందిస్తూ జిల్లాలో కృష్ణా, గోదావరి కాలువలను మూసివేత తేదీని ఈ నెల 22 వరకు పొడిగించినందున ఈ లోగా ఉమ్మడి పశ్చిమలో త్రాగునీటి నీటి వనరులను పూర్తి స్థాయిలో నింపుకోవాలని, కాల్వల ద్వారా శివారు ప్రాంతాలకు కూడా నీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రోటోకాల్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

మండలంలో చేపట్టే ప్రభుత్వ అధికారిక అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రోటోకాల్ ప్రకారం సంబంధిత జెడ్పిటిసిలు, ఎంపిపిలు, ఇతర ప్రజా ప్రతినిధులకు తెలియజేయాలని, ప్రోటోకాల్ ఉల్లంఘించే అధికారులపై చర్యలు తీసుకుంటా మని జెడ్పి చైర్ పర్సన్ పద్మశ్రీ హెచ్చరించారు. ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ మాట్లాడుతూ జెడ్పిటిసీలు, ఎంపిటిసిలకు గత 18 నెలలుగా రావలసిన గౌరవ వేతనం బకాయిలు అందించేందుకు ▶మిగతా 2లో..

పౌరసేవల్లో జవాబుదారీతనం ఉండాలి

కలెక్టర్ పి. ప్రశాంతి

విశాలాంధ్ర- తూర్పుగోదావరి : పౌర సేవలు అందించే క్రమంలో ఫిర్యాదులు పరిష్కార విధానంలో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది జవాబు దారీతనం ఖచ్చితంగా కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి స్పష్టం చేశారు. పౌర సేవలు అందించే క్రమంలో ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజాభి

ప్రాయ సేకరణ నిర్వ హించి, వాటిని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్టు పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. విజయానంద అమరావతి నుంచి ఉచిత ఇసుక పాలసీ, రానున్న వర్షాకాలం ముందస్తు నిల్వలు, పీఎం కుసుమ్ సోలార్ పవర్ యూనిట్లు ఏర్పాటు, భూసంబంధ అంశాలు, పురపాలక, గ్రామీణ ప్రాంతాల్లో వేసవి దృష్ట్యా త్రాగునీరు సరఫరా, కీలకమైన ప్రభుత్వ ప్రజా సంప్రదింపు అంశాలు , ఎమ్ఎస్ఎమ్ఈ సర్వే, ఇండస్ట్రియల్ పార్క్, ▶మిగతా 2లో..

లింగ నిర్ధారణ పరీక్ష చేయరాదు

డీఎంహెచ్వో డాక్టర్ జి.గీతా బాయి

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లో లింగ నిర్ధారణ పరీక్షలు చేయకూడదని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ జి.గీతా బాయి అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా స్థాయి గర్భస్థ పిండ లింగ నిర్ధారణ కమిటీ సలహా సంఘం

సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా లో ఉన్న అన్ని స్కానింగ్ కేంద్రాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి నిర్వాహకులు సింగల్ బెడ్ ఉన్నను ఫైర్ డిపార్ట్మెంట్ నుండి ఫైర్ ఎన్ఓసి తప్పని సరిగా తీసుకోవాలన్నారు. కంటి స్కానింగ్ కేంద్రాలవారు పి.సి.పి.ఎన్ .డి.టి. నుండి మినహాయింపు ఇప్పించవలసినది గా కోరగా డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేరింగ్ కమిటీ వారితో చర్చించి తగు చర్యలు తీసుకోవల్సి నదిగా కోరారు. ఈ సమావేశంలో ▶మిగతా 2లో..

రిటైర్మెంట్ వయోపరిమితి పెంచాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ డిమాండ్

విశాలాంధ్ర - సామర్లకోట : ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అనుబంధ సంఘ సామర్లకోట కమిటీ ప్రధాన కార్యదర్శి కశింకోట కిషోర్ అధ్యక్షతన స్థానిక సామర్లకోట పురపాలక సంఘం ఎదుట పురపాలక పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గురువారం నిరసన ధర్నా చేపట్టారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, పట్టణ ఏఐటియుసి నాయకులు పెద్ది రెడ్ల సత్యనారాయణ, సీపీఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ హాజరయ్యారు.

తోకల ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఆప్కాస్ అవుట్ సోర్సింగ్ కార్మికులందరికీ రిటైర్మెంట్ వయోపరిమితి 62 సంవత్సరాలకు పెంచాలని ప్రసాద్ డిమాండ్ చేశారు. ముఖ్యంగా పారిశుధ్య కార్మికులకు వెంటనే వర్తింప చేయాలని, రిటైర్మెంట్ పేరుతో కార్మికులను విధుల నుండి తొలగిస్తున్నా రని తొలగించడం వల్ల సిబ్బంది కొరత ఏర్పడుతుందని అన్నారు. జనాభా కనుగుణంగా తగు సిబ్బంది లేనందున పారిశుధ్యం కుంటు బడుతుందని అన్నారు. డిప్యుటేషన్ పేరుతో నియమించిన సిబ్బందిని ఆఫీసులలో, రాజకీయ నాయకులు ఇంట్లో తమ సొంత ప్రయోజనాలకు ఉపయోగిస్తున్నారని, దీనివల్ల కార్మికుల కొరత ఏర్పడుతుందని ఈ పని భారాన్ని ఇతర కార్మికులపై మోపి ఇన్స్పెక్టర్లు, మేస్త్రిలు, సచివాలయ సెక్రటరీలు కార్మికులను వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. ఇవి తక్షణమే ▶మిగతా 2లో..

వసతి గృహాల మరమ్మతులు ఎప్పటికి పూర్తయ్యేను?

విశాలాంధ్ర-లింగపాలెం: సాంఘిక సంక్షేమ వసతి గృహాల మరమ్మతులకు ప్రభుత్వం నిధులు కేటాయించినా పనులు జాప్యం అవ్వటంతో ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతున్నది. 30 ఏళ్ల క్రితం నిర్మించిన ధర్మాజీగూడెంలోని బాలుర, బాలికల వసతి గృహాలలో సౌకర్యాలులేక విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఒక్కో వసతిగృహంలో 150 మంది విద్యార్థులు ఉంటున్నారు. గత కొన్నేళ్ల నుంచి ఆ వసతి గృహాలలో చేరే విద్యార్థుల సంఖ్య పెరుగు తూనే ఉంది. విద్యార్థులకు తగినట్లుగా సరిపడ మరుగుదొడ్లు, స్నానపు గదులులేవు. ఉండేందుకు గదులు చాలటం లేదు. సరైన రీడింగ్ రూములు లేవు. బాలికలకు ప్రత్యేకమైన గది ఉండాల్సి ఉండగా అది కూడా లేదు. వసతి గృహాలలో ప్రహరీలు పూర్తిస్థాయిలో లేవు. ఉన్న ప్రహరీలు శిథిలమై కూలిపోయే పరిస్థితుల్లో ఉన్నాయి. ఇలా చెప్పు కుంటూపోతే అన్నీ సమస్యలే. కూటమి ప్రభుత్వం

అధికారంలోకి వచ్చాక వసతి గృహాల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి పెట్టింది. వసతి గృహాల భవనాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో మరమ్మ తుల కోసం నిధులు కేటాయించింది. జనవరిలో నిధులు మంజూరు చేశారు. మూడు నెలల్లో పనులు పూర్తి చేయాల్సి ఉండగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా పనులు జరగటంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతున్నది. లింగపాలెం మండలంలోని మూడు సంక్షేమ వసతి గృహాలకు మరమ్మతుల కోసం నిధులు కేటాయించారు. ధర్మాజీగూడెంలోని బాలుర వసతిగృహానికి రూ.27 లక్షలు, బాలికల వసతి గృహానికి రూ.19 లక్షలు, లింగపాలెం బాలుర వసతి గృహానికి రూ.9 లక్షలు మరమ్మతుల కోసం నిధులు ఇచ్చారు. ఇచ్చిన నిధులతో పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేయటానికి వీలులేని పరిస్థితి నెలకొందని సాంఘిక సంక్షేమశాఖ సిబ్బంది,ప్రజలు, కాంట్రాక్టర్ల నుంచి అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇచ్చిన నిధులలో జీఎస్టీ, సీనరేజ్ ఖర్చుల నిమిత్తం ఇరవై శాతం ▶మిగతా 2లో..

అక్షరాస్యత సాధనకు ఉల్లాస్

విశాలాంధ్ర-ఏలూరు: నిరక్షరాస్య మహిళలను అక్షరాస్యులను చేసేందుకు నిర్వహించే ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్, 16 నుండి ఏప్రిల్ 20వ తేదీ వరకు సర్వే నిర్వహించి జిల్లాలో నిరక్షరాస్యులైన మహిళలను గుర్తించాలని ఇన్చార్జి జిల్లా కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్లో జిల్లా వయోజన విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుర్తించిన

నిరక్షరాస్యులకు మే 5వ తేదీ నుండి సెప్టెంబరు 18వ తేదీ వరకు వాలంటరీ టీచర్లతో తరగతులు నిర్వహించనున్నట్టు తెలిపారు. అనంతరం సెప్టెంబరు నెలాఖరులో వారికి తుది పరీక్షలు నిర్వహించాలన్నారు. ఉల్లాస్ 2025-26 అక్షరాస్యతా కార్యక్రమంలో జిల్లాలో డిఆర్డిఏ, మెప్మా ఆధ్వర్యంలోని డ్వాక్రా గ్రూపుల్లో నిరక్షరాస్యులైన గ్రూపు మహిళలను అక్షరాస్యులుగా చేయనున్నట్టు తెలిపారు. గత ఏడాది ఉల్లాస్ కార్యక్రమంలో మొదటి విడతగా 7,321 మందికి డిజిటల్ లిటరసీ, ▶మిగతా 2లో..

ఉపాధి పథకంలో సాంకేతిక స్థాయి సహాయకుల నియామకం

విశాలాంధ్ర-లింగపాలెం: లింగపాలెం మండలంలో ఉపాధి పథకంలో సాంకేతిక స్థాయి సహాయకుల భర్తీ జరిగింది. కొన్నేళ్లుగా మండలంలో ఒక్క సాంకేతిక స్థాయి సహాయకుడు మాత్రమే పనిచేస్తున్నారు. దీనివల్ల పనిభారం అధికమై అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రభుత్వం వీరిని భర్తీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా లింగపాలెం మండలానికి ముగ్గురు సాంకేతిక స్థాయి సహాయకులను నియమించారు. ఐదేళ్ల నుంచి లింగపాలెం మండలంలో సాంకేతిక స్థాయి సహాయకునిగా పనిచేస్తున్న నరసయ్యను ముసు నూరు మండలానికి బదిలీ చేశారు. లింగపాలెం మండలానికి చాట్రాయి మండలం నుంచి చంద్రమోహన్, పెదవేగి మండలం నుంచి రవికుమార్, వర్మలను నియమించారు.

పౌష్టికాహార లోపంపై అవగాహన

విశాలాంధ్ర- పాలకోడేరు : పౌష్టికాహార వక్షోత్సవంలో భాగంగా గురువారం పాలకోడేరు మండలం కుముదవల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో

కమ్యూనిటీ స్థాయిలో పౌష్టికాహార లోపం గల పిల్లల బాగోగులు చూడడం కోసం తల్లులందరికీ ఐసిడిఎస్ సిబ్బందిచే అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సంబంధిత ఐసిడిఎస్ సిబ్బంది మాట్లాడుతూ పిల్లలకు సరైన పోషకాహారం అందించకపోతే మానసికంగాను, శారీరకంగానూ భవిష్యత్తులో చాలా ఇబ్బందులకు గురవుతారని తెలిపారు. తదనంతరం లోపల వాసన గలిగిన పిల్లలను స్థానిక పాలకోడేరు పీహెచ్సీలో డాక్టర్ రంగం నాయుడు గారిచే పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ పార్వతి, అంగన్వాడి సిబ్బంది, పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.

కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల నిరసన

విశాలాంధ్ర-టి నరసాపురం: రాష్ట్ర కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ పిలుపుమేరకు టి నరసాపురం పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లో విధులు నిర్వహిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు గురువారం నిరసన బాట పట్టారు. స్థానిక ప్రాథమిక

ఆరోగ్య కేంద్రం ముందు ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యవసర, ఓపీ సేవలు మినహా మిగతా అన్ని సర్వేలు, ఆన్లైన్ వర్క్స్ నిలుపుదల చేసినట్లు తెలిపారు. సమ్మె నిమిత్తం మెడికల్ ఆఫీసర్ ఫణీంద్ర బాబుకు నోటీసు ఇవ్వగా ఆయన తీసుకోవడానికి నిరాకరిం చారని వారు తెలిపారు. మెడికల్ ఆఫీసర్ నిరాకరించడంతో ఇది న్యాయమైన డిమాండ్ల కోసం చేసే రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమం అని వివరించినప్పటికీ ఆయన వినకపోవడంతో నోటీసు కంప్లైంట్ బాక్స్లో వేసి కార్యాచరణ లో భాగంగా శాంతియుత నిరసన తెలియజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ కె రాజు, ఎస్.సిద్దయ్య, బి. నాగబాబు, ఎస్.విజయ రామరాజు, జి. రాజ్యలక్ష్మి, కె. అనూష, ఇ. ప్రసన్న కుమారి తదితరులు పాల్గొన్నారు.

చర్యలు (1వ పేజీ తరువాయి)

చర్యలు తీసుకోవాలని కోరారు. తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ జూలైలో కురిసిన అధిక వర్షాలు వలన పంటల కోల్పోయిన రైతాంగానికి ఇన్పుట్ సబ్సిడీ ఇంకా జమ కాలేదని, వెంటనే జమ అయ్యేలా చూడాలని కోరారు. ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా పరిషత్తు మూడు జిల్లాలకు సంబంధించినది కాబట్టి సంఖ్యా బలంగా అన్ని నియోజకవర్గాలకు సమానంగా నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలని చిర్రి బాలరాజు కోరారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ కె.భీమేశ్వరరావు, పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాల జాయింట్ కలెక్టర్లు టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఎస్.చిన్న రాముడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉల్లాస్ (1వ పేజీ తరువాయి)

ఫైనాన్సియల్ లిటరసీ, ఫంక్షనల్ లిటరసీ కార్యక్రమాన్ని డ్వాక్రా గ్రూపుల్లోని నిరక్షరాస్యులైన మహిళలకు ఏర్పాటు చేసి తరువాత పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. సదరు పరీక్షకు 7,285 మంది హాజరై ఉత్తీర్ణత సాధించారన్నారు. సమావేశంలో వయోజన విద్య ఏలూరు జిల్లా నోడల్ అధికారి కెవివి సత్యనారాయణ, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, మెప్మా పిడి హెప్సిబా, డిఇఓ వెంకట లక్ష్మమ్మ, ఐసిడిఎస్ పిడి పి.శారద, డివిజనల్ పంచాయతీ అధికారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

లింగనిర్ధారణ (1వ పేజీ తరువాయి)

డాక్టర్ ఎం.సుబ్బ లక్ష్మీ, డాక్టర్ కె . ప్రవీణ్ కుమార్, యు వి .రమణ రాజు, మెంబర్స్ మరియు డి వై డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి. ప్రసాద్, డాక్టర్ దేవ సుధా లక్ష్మీ,ప్రోగ్రాం ఆఫీసర్, డాక్టర్ సిహెచ్ భావన, వి ఎస్ ఆర్ కె కుమారి, డి హెచ్ ఈ , పి సుకుమార్, ఎంపీహెచ్వోలు పాల్గొన్నారు.

పూర్తయ్యేను? (1వ పేజీ తరువాయి)

నిధులు ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంది. ఇవి గాక ఇతరత్రా అనేక ఖర్చులు, మామూలు చెల్లించుకోవలసిన పరిస్థితి నెలకొంది. ఇవన్నీ పోను ఉన్న నిధులతో ఏమేర నాణ్యతగా పనులు చేస్తారనే ప్రశ్న తలెత్తుతుంది.ఈ నిధులతో అప్పగించిన పనులను మరమ్మతు చేయటానికి ఏమాత్రం సరిపోని పరిస్థితి నెలకొంది. దీనివల్ల అరకొరగా, నాణ్యతగా పనులు చేయలేని పరిస్థితులు ఉన్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. వసతి గృహాల మరమ్మతు పనులు ప్రారంభించి నెలరోజులు అవుతున్నా ఏపని పూర్తి కాలేదు. అరకొరగా నామమాత్రంగా పనులు జరుగుతున్నాయి. మరమ్మతు పనులపై పర్యవేక్షణ కొరవడుతుందనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. వీటి పనులు సకాలంలో జరుగుతాయని ఆశపడిన విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు,వసతి గృహాల సిబ్బంది నిరాశ చెందుతున్నారు. మరమ్మతులకు కేటాయించిన నిధులు సరిపోకపోవడంతో ధర్మాజీగూడెం బాలుర, బాలికల వసతి గృహాలకు అదనంగా రూ. 10 లక్షల చొప్పున నిధులు అదనంగా అవసరం అవుతాయని ఇంజనీరింగ్ సిబ్బంది అంటున్నారు. ఈరెండు వసతి గృహాలకు రూ.5లక్షల చొప్పున నిధుల కోసం సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ఉన్నత అధికారులకు ప్రతిపాదనలు పంపారు. అదనపు నిధులు మంజూరు చేస్తారో? చేయరో?సంగతి అలా ఉంచితే ఉన్న నిధులతో పనులు వేగంగా జరగకపోవడం పనులపై పర్యవేక్షణ లేకపోవడం సమస్యగా మారింది. పరిస్థితులు ఇలాగే ఉంటే పాఠశాలలు పున:ప్రారంభం నాటికి కూడా పనులు పూర్తవ్వని ప్రతి ఒక్కరిలో అనుమానం కలుగుతుంది. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని పనులను నాణ్యతగా, వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రతి ఒక్కరు కోరుతున్నారు

పరిమితి పెంచాలి (1వ పేజీ తరువాయి)

మానుకోవాలని, డిప్యూటేషన్ పేరున ఉన్న సిబ్బందిచే పారిశుద్ధ్య పనులు చేయించడం లేదా జనాభా కనుగుణంగా సిబ్బందిని పెంచడం, ప్రజా ప్రతినిధులు పురపాలక సంఘం పనుల పై దృష్టి సారించాలన్నారు. పెద్దిరెడ్ల సత్యనారాయణ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు 60 సంవత్సరాల పాటు దుర్భరమైన జీవితాలు గడిపారని, వారి సేవలను వినియోగించుకున్న ప్రభుత్వం వారిని గుర్తించాలన్నారు. కామిరెడ్డి బోడకొండ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తికాకుం డానే కార్మికులపై వేటు ప్రారంభించిందని మండిపడ్డారు. పారిశుధ్య కార్మికులపై ఈ ప్రభావం చూపిస్తున్నారని, ఔట్సోర్సింగ్ కార్మికులను రిటైర్మెంట్ పేరుతో విధుల నుండి తొలగిస్తూ వారిని ఇంటికిపంపే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం పునరాలోచన చేసి ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న ఆప్కాస్, ఔట్సోర్సింగ్ కార్మికులందర్నీ తక్షణమే పర్మినెంట్ చేయాలని, కార్మిక ఉద్యమాలకు సీపీఐ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన అన్నారు. ధర్నా అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మేనేజర్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు బొత్స శ్రీను, మల్లిపూడి లక్ష్మి, మిరియాల పెద్ద, చెన్న వెంకటే శ్వర్లు, చిడతా వరలక్ష్మి, కసింకోట ఆనందరావు, సింగంపల్లి అప్పారావు, బంగారు వెంకన్న, తాతపూడి శ్రీనివాసరావు, గుడుపు దుర్గా ప్రసాద్, నాగాళ్ల బంగారాజు, చింతల లావరాజు, సింగంపల్లి అనంత కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జవాబుదారీతనం (1వ పేజీ తరువాయి)

స్వర్ణ ఆంధ్రా - స్వచ్ఛ ఆంధ్రా పై జిల్లాల ప్రగతిపై సమీక్షించారు. స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ పి. ప్రశాంతి, ఎస్పీ డి. నరసింహా కిషోర్, జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, వర్షాకాలంలో నిర్మాణ పనులకు సంబంధించి ఎటువంటి ఆటంకం లేకుండా జిల్లా పరిధిలో 18 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అందు బాటులోకి తీసుకుని రానున్నట్లు తెలియ చేశారు. సాండ్ బ్యాంకుల ద్వారా వర్షా కాలం కోసం వినియోగదారుడికి ఇసుకను అందుబాటులో ఉండేలా, సదరు కార్యకలాపాలపై పర్యవేక్షణ చెయ్యడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా వేసవి కాలంలో ఎక్కడ త్రాగునీటి సరఫరా లో ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చెయ్యడం జరిగిందని, అందుకు అనుగుణంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఇండస్ట్రియల్ పార్క్ కింద నిడదవోలు పట్టణ ప్రాంతంలో భూ సేకరణ చేయాలని, జేసీ ఆధ్వర్యంలో తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్పీ డి.నరసింహ కిషోర్ జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్, జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామమూర్తి, ఇన్చార్జి లు హౌసింగ్ పీడీ ఎస్ భాస్కర్ రెడ్డి, ఏపీ ఎస్పీడీసీఎల్ సుబంధ ఇంజనీర్ కె . తిలక్ కుమార్, డిపిఓ వి. శాంతామణి, డి ఎం సప్లై టి. రాధిక, డి ఎల్ డి ఓ లు పి వీణాదేవి, ఎ. శ్రీవారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉగాది ప్రథమ వర్థంతి

విశాలాంధ్ర -భీమవరం: ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పునర్ నిర్మాణ కర్తల్లో ఒకరు, నటుడు, దర్శకుడు పులఖండం ఉగాది ప్రథమ వర్ధంతి శనివారం ఉదయం 11 గంటలకు భీమవరం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సీతారాంప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి రాష్ట్ర నాయకులు హాజరవుతారని, కళాకారులు, కళాభిమానులు, ఉగాది మిత్రులు ,బంధువులు తప్పక హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

పులఖండంకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర -భీమవరం: భీమవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన అధ్యక్షుడు పులఖండం కోటేశ్వరరావుకు పట్టణంలోని సీనియర్ సిటిజన్స్ ఫోరం ఫర్ బెటర్ సొసైటీ, యూత్ హాస్టల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ రాష్ట్ర పెన్షనర్ల సంఘం ప్రతినిధులు

గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సంఘాల ప్రతినిధులు కార్యక్రమంలో బోనం పాండురంగారావు, ప్రొఫెసర్ మట్లపూడి సత్యనారాయణ, తాళ్లపూడి గాంధీ, పెన్మత్స రామకృష్ణంరాజు, కంటికిరెడ్డి వెంకట రత్నం, కోశాధికారి ఎస్.హనుమంతరావు, కామేశ్వరరావు, చెరుకువాడ రంగసాయి తదితరులు పాల్గొన్నారు.

రాజర్షికి అభినందనలు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణానికి చెందిన మహాశివ బట్టు రాజర్షి నాటక రంగంలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి కందుకూరి పురస్కార అవార్డును అందుకున్నారు. రాజర్షిని సీపీఐ మండల కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు అభినందించారు. ఈ

సందర్భంగా ఆంజనేయరాజు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో పలుసార్లు ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డులు అందుకుని రంగస్థల కళాకారుడిగా అంచెలంచెలుగా ఎదు గుతూ, కందుకూరి పురస్కార అవార్డు అందుకుని రాజర్షి కొయ్యలగూడెం మండలానికి మంచి పేరు తీసుకువచ్చారని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయునిగా సేవలందిస్తూ, ఎంతోమందిని ఉత్తమ ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దడంతోపాటు, వారందరికీ అభ్యుదయ భావాలను, సామాజిక స్ఫూర్తిని కలిగించి, విద్యార్థులను తన బిడ్డలుగా ఆదరించి, విద్యాబోధన అందించడంతోపాటు, రంగస్థలం కళాకారు నిగా, ప్రజా సమస్యలను ఇతివృత్తంగా తీసుకొని, రంగస్థలంపై నటించి వేలాదిమంది ప్రేక్షకుల అభిమానాన్ని సంపాదించుకోవడం హర్షించదగ్గ విషయమని, ఆంజనేయరాజు రాజర్షిని అభినందించారు.

ఆహారం వితరణ

విశాలాంధ్ర -భీమవరం: పెన్నాడ బైట్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులు భీమవరంలోని ప్రేమాలయం వృద్ధాశ్రమానికి గురువారం ఆహారం అందచేశారు. ఈ సందర్భంగా కళాశాల అకడమిక్ డీన్ డాక్టర్

కురెళ్ళ భాస్కరరావు మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు నెలలో ఒక రోజు ఒక వృద్ధాశ్రమాన్ని సందర్శించి అక్కడి వారికి కావలసిన సదుపాయాలను సమకూరుస్తున్నారని తెలిపారు. దీనివల్ల విద్యార్థులలో సేవాగుణం పెరిగి భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి అవకాశం కలుగుతుందని అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎస్.మురళీకృష్ణ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఏబిఎస్ఆర్ మనోహర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి మృతుల కుటుంబాలకు పాతిక లక్షలు ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలి

విశాలాంధ్ర -భీమవరం: మొగల్తూరు గ్రామం నల్లం వారి తోటకు చెందిన ఇద్దరు ఉపాధి హామీ కూలీలు వ్యాను ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని సీపీఐ భీమవరం రూరల్ మండల కార్యదర్శి ఎం.సీతారాం ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన మీడియాకొక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ హైవేలో వ్యాన్ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లుగా తెలుస్తుందన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఇద్దరు ఉపాధి కూలీలు ఉపాధి హామీ పనులకు వెళుతూ వ్యాన్ ప్రమాదంలో మృతి చెందడం వారి కుటుంబాలకు ఎంతో లోటని ప్రభుత్వం వెంటనే స్పందించి బాధ్యత కుటుంబాలకు ఒక్క కుటుంబానికి 25 లక్షల రూపాయలు చొప్పున సహాయం అందించాలని అలాగే వారికి ఇన్సూరెన్స్ వర్తింప చేయాలని సీతారాం ప్రసాద్ అన్నారు. సమాజంలో అట్టడుగు వర్గాల వారు ఉపాధి హామీ పనులు చేయడంలో ముందుంటారని అటువంటి వారిని పనులు తీసుకెళ్లేటప్పుడు కూడా జాగ్రత్తలు వహించాల్సిం దని, ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు ఇబ్బంది కలగ కుండా జాగ్రత్త వహించాలని, తక్షణమే వారికి ప్రభుత్వ సహాయం అందించాలని ఆయన కోరారు.

జాతీయ రహదారిపై దుకాణదారుల నిరసన

విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం రూరల్ : మండలంలోని వేగవరంలో తల్లాడ, దేవరపల్లి జాతీయ రహదారిపై పెట్రోల్ బాటిళ్లతో గురువారం చిరు దుకాణ యజ మానులు రాస్తారోకో చేపట్టారు. 40 సంవత్సరాలుగా ఈ జాతీయ రహదారి పక్కన ఉంటున్న దుకాణాలను ఖాళీ చేయించడానికి అధికారులు చూస్తున్నారని అన్నారు. రోడ్డు పక్కన

ఉన్న చిరు దుకాణాలను తొలగించాలని వేగవరం గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు అధికారులకు ఫిర్యాదు చేశారని బాధితులు పేర్కొన్నారు. అధికా రులు దుకాణాలు తొలగిస్తే మాకు చావే శరణ్యం అంటూ పెట్రోల్ బాటిళ్లతో నినాదాలు చేశారు. చిరు దుకాణాలు తొలగించకుండా ఉన్నతాధికారులు న్యాయం చేయాలని బాధితులు కోరారు.

నమస్తే పై సర్వే

విశాలాంధ్ర -భీమవరం: స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేషనల్ యాక్షన్ ఫర్ మేకనైజ్డ్ శానిటేషన్ ఎకోసిస్టమ్ (నమస్తే) పథకం సర్వే నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమవరం పట్టణం, సమీప ప్రాంతాల్లో రోడ్లు, వీధులు వెంబడి చెత్తను ఏరుకునేవారు, ఇంటింటికి వెళ్ళి వాహనాల ద్వారా చెత్తను సేకరించి అమ్ముకునేవారు, పారిశుద్ధ కార్మికులు మొదలైన వారికి వృత్తిపరమైన గుర్తింపు కార్డులు, పీపీఈ కిట్లు, సామాజిక, ఆర్థిక, ఆరోగ్య భద్రత ప్రయోజనాలు మరియు నైపుణ్య మెరుగుదల కొరకు తగిన శిక్షణ అందజేయు నిమిత్తం ఈనెల 21, 22, 23 తేదీల్లో భీమవరం పురపాలక సంఘ కార్యాలయంలో ఉదయం గం. 10.00 ల నుండి మధ్యాహ్నం గం.2.00 ల వరకు ప్రత్యేక క్యాంపు ద్వారా సర్వే నిర్వహిస్తున్నామన్నారు. సదరు వ్యక్తులు క్యాంపులో తమ ఆధార్ కార్డు, బ్యాంక్ అక్కౌంట్, ఏదైనా గుర్తింపు కార్డుల ద్వారా తమ పేరును నమోదు చేసుకొని ప్రభుత్వము వారి ద్వారా తగిన సామాజిక, ఆర్థిక, ఆరోగ్య భద్రత ప్రయోజనాలు పొందగలరని ఆయన సూచించారు.

ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - పాలకొల్లు : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసి చైర్మన్ కోడి విజయభాస్కర్ అన్నారు. గురువారం పాలకొల్లు రూరల్ గ్రామపంచాయతీ ఆవరణలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోడి విజయభాస్కర్ మాట్లాడుతూ మేజర్ పంచాయతీ అయిన పాలకొల్లు రూరల్ గ్రామపంచాయతీ 13 హామ్లెట్స్ కలిగి ఉన్న అతిపెద్ద పంచాయతీ అన్నారు. గ్రామీణ ప్రాంతాల విలీనంలో ఏడు గ్రామాలు, మున్సిపాలిటీలో విలీనం కానున్నాయన్నారు. కొన్ని కారణాలవల్ల విలీనం ప్రక్రియ పూర్తి కాలేదన్నారు. కార్యక్రమంలో భాగంగా 300 మందికి జాబ్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కార్యదర్శి పాముల రజని, మాజీ సర్పంచ్ దొడ్డ శ్రీనివాసరావు, మాజీ మండల ఉపాధ్యక్షుడు దిడ్ల రామాంజనేయులు, గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి సిహెచ్ సత్యనారాయణ (సత్తిబాబు), జక్కంపూడి రాంబాబు, భద్రరావు తదితరులు పాల్గొన్నారు.

రెండో ఫేజ్ రీసర్వేలో ఐదు గ్రామాల ఎంపిక

- 7,109 ఎకరాలలో రీసర్వేకు ఏర్పాట్లు
- నూజివీడు రెవెన్యూ డివిజన్ సబ్ కలెక్టర్ వెల్లడి

విశాలాంధ్ర- లింగపాలెం: నూజివీడు రెవెన్యూ సబ్ డివిజన్ పరిధిలో రెండో ఫేజ్ రీసర్వే నిర్వహిస్తున్నట్లు సబ్ కలెక్టర్ స్మరణరాజ్ తెలిపారు. రెండవ ఫేజ్‌లో ఐదు గ్రామాలను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. లింగపాలెం మండలంలో కొత్తపల్లి, చింతలపూడి మండలంలో శంఖుచక్రపురం, నూజివీడు మండ లంలో జంగంగూడెం, ముసునూరు మండలంలో తాళ్లవల్లి, ఆగిరిపల్లి మండ లంలో నూకొండపల్లి గ్రామాలను ఎంపిక చేసామని అన్నారు. ఈ గ్రామా లలో దాదాపు 7,110 ఎకరాలలో రీసర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. భూములను రీసర్వే చేయడం వల్ల వివాదాలు సమసి పోతాయని రైతులు ప్రశాంతంగా వ్యవ సాయం చేసుకోవడానికి వీలు కలుగు తుందని అన్నారు. రీసర్వేకు ప్రతి ఒక్క రైతు సహకరించాలని కోరారు. రీసర్వేకు ఎంపిక చేసిన గ్రామాలలో 60 మంది రెవెన్యూ ఉద్యోగులు, గ్రామ, మండల సర్వేయర్లు విధులు నిర్వహిస్తారని వీరిపై ప్రతి మండలంలోని తహసిల్దార్, రీసర్వే డిప్యూటీ తహసీల్దార్లు పర్యవేక్షణ చేస్తారని అన్నారు. మరో 20 మంది రెవిన్యూ ఉద్యోగులు రీసర్వేకు సంబం ధించి కార్యాలయాలలో పనిచేస్తారని తెలిపారు. రీసర్వేలో ఎక్కడ పొరపాట్లు జరగకుండా ముందు నుంచే తగిన జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. రీసర్వేలో పొరపాట్లు జరిగితే రైతులు అప్పీలు చేసుకునే అవకాశం ఉందని సబ్ కలెక్టర్ తెలిపారు. రీసర్వే పారదర్శకంగా ఉంటుందని అన్నారు.

నేడు సర్వోదయ ఆవిర్భావ దినోత్సవం

-సర్వోన్నత చారిత్రక జ్ఞాపకం నాచుగుంట సర్వోదయ స్తూపం

-65 ఏళ్ల చారిత్రక ఆనవాళ్లు

విశాలాంధ్ర- ఉంగుటూరు: ఆ స్తూపం సర్వోదయ ఉద్యమ స్ఫూర్తికి నిలువెత్తు జ్ఞాపకం. 1961 ఏప్రిల్ 13 నుండి 3 రోజులు జరిగిన సర్వోదయ సమ్మేళనంకు చిహ్నంగా రూపు దాల్చిన ఆ స్తూపం ఏర్పాటు వెనుక ఎంతోచారిత్రక నేపథ్యం ఉంది. ఇంతకీ ఆ స్తూపం ఎక్కడ ఉంది అనుకుంటున్నారా? ఎక్కడో కాదండి! ఉంగుటూరు మండలం లోని నాచుగుంటలో. ఆనాటి భారత రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్, ఆనాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి దామోదరం సంజీవయ్య, ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, జయప్రకాష్ నారాయణన్ వంటి మహనీయులు ఆ సమ్మేళనంలో ప్రసంగించారు. దండిసూత్ర ధారి ప్రభాకర్ జీ, యర్నేని సుబ్రహ్మణ్యం, ఆచార్య ఎన్ జీ రంగా,గాంధీజీ మనుమడు మోహన్‌లాల్ ఆ సమ్మేళనంలో ప్రసంగించారు. ఆనాటి నేత, విద్యాదాత చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు, పర్యవేక్షణలో సర్వోదయ సమ్మేళనం జరిగింది. 70 ఎకరాల పంట పొలం లో జరిగిన సమ్మేళనం ఎంతో స్ఫూర్తిని కలిగించింది. ఆనాడు 10వేల మంది తో ఏర్పాటైన సర్వోదయ దండు ఆ కార్యక్రమం కోసం ప్రత్యేక రైల్వే స్టేషన్ ఏర్పాటు, పెద్దపెద్ద చలువ పందిళ్ళ ఏర్పాటు చేయడం విశేషం. 1961నుండి ప్రతి ఏటా స్తూపం ఆవిర్భావ దినోత్సవం ఏప్రిల్ 18న వైభవంగా జరుగుతుంది. ఈ నెల 18న ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పలు కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా సర్వోదయ మండలి కార్యదర్శి ఇందుకూరి ప్రసాద రాజు వెల్లడించారు.

పోలవరం ప్రాజెక్టులో మట్టి నాణ్యత పరీక్షలు



విశాలాంధ్ర - పోలవరం : పోలవరం ప్రాజెక్టు పరిధిలో మట్టి నాణ్యత పరీక్షలు రెండో రోజు గురువారం కూడా కేంద్ర నిపుణుల బృందం చేసింది. సెంట్రల్ మెటీరియల్ అండ్ సాయిల్ రీసెర్చ్ సెంటర్ నిపుణులు బి. సిద్ధార్ద్ హెడావో, విపుల్ కుమార్ గుప్తా, జలవనరుల శాఖ అధికారి నిర్మల తదితరులు రెండోరోజు దండంగి, పోలవరం జల విద్యుత్ కేంద్రం పరిసరాలతో పాటు పలు ప్రాంతాల్లో మట్టి నమూనాలు సేకరించారు. ఈ మట్టిని స్థానికంగా లేబరేటరీలో పరీక్షించడం తో పాటు, మరింత సూక్ష్మంగా తమ కేంద్ర కార్యాలయం లో పరీక్షించేందుకు సేకరించారు. స్థానికంగా, సెంట్రల్ సాయిల్ అండ్ మెటీరియల్ రీసెర్చ్ సెంటర్ లో నిర్వహించే పరీక్షల్లో వచ్చిన ఫలితాల ఆధారంగా పోలవరం ప్రాజెక్టులో అవసరమైన ప్రాంతాల్లో అవసరమైన మేర ఈ మట్టిని వినియోగిస్తామని జలవనరుల శాఖ అధికారులు తెలిపారు. మట్టి నాణ్యతా పరీక్షల్లో జలవనరుల శాఖ డీఈ వి.నిర్మల, ఈఈ డి శ్రీనివాసులు, నిర్మాణ సంస్థ మేఘా ఇంజనీరింగ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

విశాలాంధ్ర : పాలకోడేరు : పాలకోడేరు మండలం పెన్నాడ గ్రామంలో ఎన్నో ఏళ్లుగా మంచినీటి కోసం పడుతున్న కష్టాలను స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘు రామకృష్ణరాజు దృష్టికి గ్రామస్తులు తీసుకువెళ్లగా సమస్యను పరిశీలిం చేందుకు ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు గురువారం పెన్నాడ

గ్రామంలోని మంచినీటి చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువుకు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న అడవి కోడు కాలువ నుండి 55 లక్షల రూపాయల నిధులతో నేరుగా స్వచ్ఛమైన మంచినీటిని రెండు నెలల్లో గ్రామస్తులకు అందజేస్తానని హామీ ఇచ్చారు. చెరువుకు ఆనుకుని ఉన్న దేవాదాయ ధర్మాదాయ శాఖకు చెందిన ఐదు ఎకరాల 60 సెంట్లు భూమిని భవిష్యత్తులో మంచినీటి చెరువుగా ఉపయోగం లోకి తీసుకురావడానికి దేవాదాయ శాఖ అధికారులతో మాట్లాడ తాను అని దీనికి సంబంధించి ప్రణాళిక తయారు చేయాలని పక్కనే ఉన్న తహసీల్దార్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జిల్లా అనూష సత్యనారాయణ, మండల తహసీల్దార్ ఎన్. భారతి విజయలక్ష్మి, ఎంపీడీవో ఆర్.రెడ్డయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్, నాయకులు కొత్తపల్లి నాగరాజు, రమేష్, రామరాజు, పంచాయతీ వార్డు మెంబర్లు సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెదపాలపర్రులో ఉపాధి హామీ కూలీ మృతి

విశాలాంధ్ర -ముదినేపల్లి : మండలంలోని పెదపాలపర్రు గ్రామంలో ఉపాధిహామీ పథకం కూలిపనికి వెళ్లి మృతి చెందిన సంఘటన గ్రామాన్ని విషాదానికి గురిచేసింది. కూలిపనికి మేటు కోడూరు శివలక్ష్మి కూలీలతో వెళ్లిన ఓగిరాల శివజ్యోతి పనిచేస్తుండగా కళ్ళు తిరిగి కుప్పుకూలింది. గుర్తించిన గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్

సమీపంలోని వైద్యుని తీసుకురాగా పరిశీలించిన వైద్యుడు అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. కూలి మరణ వార్త విన్న సర్పంచ్ గంటా రాకేష్ కుమార్, టిడిపి మండల కన్వీనర్ చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వ పరంగా వారికి అందించాల్సిన సహాయం అందేలా చూస్తామని తెలిపారు. శివజ్యోతి మరణ వార్త తెలుసుకున్న అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి తండ్రి డాక్టర్ అంబుల మనోజ్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి రూ 5వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు.

పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-ముదినేపల్లి: అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని గర్భిణీలు, బాలింతలు , చిన్నారులు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ ప్రసూన అన్నారు. మండలంలోని చిగురుకోటలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ

సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, 2 ఏళ్లలోపు పిల్లలు వారి తల్లిదండ్రులు పౌష్టికాహార ప్రాముఖ్యతలు తెలుసుకోవాలన్నారు. చిరుధాన్యాలు, ఆకుకూరలు , పండ్లు తీసుకోవడంతో రక్తహీనత అధికమించవచ్చన్నారు. అనంతరం గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూపీ స్కూల్ ఉపాధ్యాయులు సి.వి.ఎల్ నరసింహారావు, షేక్ ముబీన, అంగనవాడి టీచర్లు ఎస్.అరుణకుమారి, గంగాభవాని, ఎ. నాగమణి, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

పొగాకు బ్యారన్‌లో మంటలు

సుమారు రూ. 15 లక్షల ఆస్తి నష్టం

విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం రూరల్ : మండలంలోని చిన్నవారిగూడెం గ్రామంలో పొగాకు ఉడికించే బ్యారన్ లో మంటలు చెలరేగి బుధవారం రాత్రి పొగాకు దగ్ధమైంది. రైతు దాకారపు అర్జున్ రావు తెలిపిన వివరాలు ప్రకారం రాత్రి యధావిధిగా తన బ్యారన్ లో

పొగాకు ఉడికిస్తున్న నేపథ్యంలో మంటలు పెద్దగా రేగి పొగాకు ఉడికించే బ్యారన్ తో పాటుగా పక్కన ఉన్న రెండవ బ్యారన్ కూడా అంటుకొని రెండు దగ్ధమయ్యాయి. . ఈ బ్యారన్లకు పక్కనే ఉడికించుకున్న పొగాకు నిలువ చేసుకునే గోడౌన్ ఉంది. ఈ గోడౌన్ కూడా అంటుకొని సుమారు రూ. 15 లక్షల వరకు నష్టం వాటిల్లిందని అర్జున్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. జంగారెడ్డిగూడెం ఫైర్ స్టేషన్ అధికారులకు సమాచారం అందించామని వారొచ్చి మంటలు అదుపు చేశారని రైతు వివరించారు. అప్పటికే నష్టం జరిగి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతును వైసీపీ నాయకులు జెట్టి గురునాధ్‌రావు, ముప్పుడి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బుద్దాల సత్యనారాయణ తదితరులు పరామర్శించారు. టొబాకో సంబంధిత అధికారులు జరిగిన ఆస్తి నష్టానికి కొంతమేర అంచనా వేసుకున్నారని, న్యాయం జరిగే విధంగా చేస్తామన్నారని రైతు అర్జున్ రావు తెలిపారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - గణపవరం: గ్రామ పంచాయతీల పరిధిలో పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కరించి, వేతనాలు పెంచాలని ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లిపూడి ఆంజనేయులు డిమాండ్ చేశారు. గురువారం గణపవరంలో జరిగిన పంచాయతీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు అనేక జీవోలు ఉన్నప్పటికీ అమలు కావడం లేదని అన్నారు జనాభా పెరిగి వీధులు పెరుగుతున్నా అదే సిబ్బందితో పని చేయిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కువ పంచాయతీల్లో ఇవే సమస్యలు కొనసాగుతున్నాయని అన్నారు. 15 , 20 సంవత్సరాలు పనిచేసినా పర్మినెంట్ లేదని, ఉపాధి గ్యారెంటీ లేకుండా పోతుందని వీటన్నింటిని చక్కదిద్దాల్సిన పాలకులు పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

కొల్లేరుపై సుప్రీంకోర్టు వెసులుబాటు శుభ పరిణామం

ఎంపీ పుట్టా మహేష్ కుమార్

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు : కొల్లేరు ప్రాంత ప్రజల వాదనలు వినిపించేందుకు సుప్రీంకోర్టు మూడు నెలలు వెసులుబాటు కల్పించడం శుభ పరిణామం అని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గురువారం అన్నారు. కొల్లేరు సమస్య శాశ్వత పరిష్కారానికి మొదటి అడుగు పడిందని ఎంపీ పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వాల మార్గదర్శకత్వంలో తనతో పాటు కైకలూరు, దెందులూరు, ఉంగుటూరు ఎమ్మెల్యేలు డాక్టర్ కామినేని శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజు, ఏలూరు జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులుతో కలిసి చేసిన కృషి ఫలించిందని స్పష్టం చేశారు. కొల్లేరు సరిహద్దులు నిర్ణయించాలని సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అధికారులు చేపట్టిన చర్యలతో ఈ ప్రాంత ప్రజలు భయాందోళనకు గురైన పరిస్థితిని ఎమ్మెల్యేలతో కలిసి తాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు వివరించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ వచ్చారని ఎంపీ వివరించారు. ఇచ్చిన మాట ప్రకారం ఎన్డీఏ ప్రభుత్వాలు కొల్లేరు సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తున్నాయని ఎంపీ మహేష్ కుమార్ స్పష్టం చేశారు.

న్యాయసేవాధికార సంస్థ ఉచిత సహాయం

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : ప్రభుత్వ పథకాలను పొందడంలో ఉన్న సమస్యలను అర్జీ రూపంలో ఇస్తే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి/సీనియర్ సివిల్ జడ్జి కె.రత్న ప్రసాద్ చెప్పారు. రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు గురువారం ఏలూరు నగరంలోని పత్తేబాద ప్రాంతంలో ఉన్న పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని ఆయన సందర్శించారు. వసతి గృహంలో వృద్ధులకు అందుతున్న సదుపాయాలు కల్పన, ఆహార పదార్థాల నాణ్యత, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా

రత్న ప్రసాద్ మాట్లాడుతూ న్యాయ సంబంధిత సమస్యలు విషయంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉచితంగా న్యాయ సహాయం అందిస్తుందని తెలియజేశారు. పరిసరాల శుభ్రతను మరింత మెరుగు పరచాల్సిన ఆవశ్యకత ఉందని, ప్రస్తుతం దోమలు బెడద ఎక్కువగా ఉందని దాన్ని నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఓటర్ లిస్టు క్లెయిమ్స్ పరిష్కరించాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: ఓటరు నమోదు, చేర్పులు, మార్పులు క్లెయిమ్స్ పరిష్కార ప్రక్రియను తప్పులు లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. గురువారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో కలెక్టర్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై క్లెయిమ్స్ పరిష్కారంపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల నమోదు, చేర్పులు, మార్పులు తదితర వివరాలను తెలియ జేస్తూ ఎవరికైనా ఎమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని కోరారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన మరపట్ల శ్యాంబాబు మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఓటర్ల నమోదులో డబల్ ఎంట్రీలు నమోదు అయి ఉన్నాయని, వాటిని సవరణ చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, గత ఆరు నెలల డేటాను పరిశీలించి ఇంకా ఎవరైనా డబుల్ ఎంట్రీలు ఉంటే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం ఓటర్లు14 లక్షల 70 వేల 886 మంది ఉండగా ఇందులో పురుషులు 7 లక్షల 20 వేల 613 మంది, మహిళలు 7 లక్షల 50 వేల 197 మంది, ట్రాన్స్ జెండర్స్ 77 మంది ఉన్నారన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టరేట్ ఇంచార్జి ఎలక్షన్ సూపరింటెండెంట్ మట్రాపు సన్యాసి రావు, వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు అవగాహన

విశాలాంధ్ర-మండవల్లి: ఐదు సంవత్సరాలు నిండిన అంగన్వాడి పిల్లలని ఎంపీపీ గవర్నమెంట్ పాఠశాలలో చేర్పించే విధంగా తల్లిదండ్రులకు వివరించాలని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మండవల్లి 1 ప్రధానోపాధ్యాయులు పిట్ట ప్రతాప్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మండవల్లి సర్పంచ్ మెండ ఝాన్సీ మాట్లాడుతూ గవర్నమెంట్ పాఠశాలలో చేర్పించే తల్లిదండ్రులకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించాలని అంగన్‌వాడి టీచర్లను కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్, వెల్ఫేర్ అసిస్టెంట్ శేష సాయి, మెండ సురేష్, వట్టిప్రోలు సుధీర్ పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం పురపాలక సంఘం

ఉద్యోగ ప్రకటన

నోటిఫికేషన్: 1/2025 తేదీ: 16-04-2025

జంగారెడ్డిగూడెం పురపాలక సంఘములో ఖాళీగా ఉన్న హెల్త్ వర్కరు **5 పోస్టులకు** గాను పనిచేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుట గురించి.

ఈ నియామకాలు మెరిట్ మరియు రిజర్వేషన్ విధానాన్ని అనుసరించి నిర్వహించబడును. మరియు ఈ ఎంపిక విధానము APCOS వారు ఇచ్చు సూచనల ప్రకారము నియామకం జరుపబడును.

ఈ ఉద్యోగమునకు అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులకు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో (గెజిటెడ్ ఆఫీసర్ ధృవీకరణతో) జంగారెడ్డిగూడెం పురపాలక సంఘ కార్యాలయము నందు **ది.17-04-2025 నుండి ది.24-04-2025 వరకు అనగా ఉదయం గం.10.30 నిమిషాల నుండి సాయంత్రం 5.00 గంటల లోపు** సమర్పించవలయును. గడువు ముగిసిన పిదప దరఖాస్తులు స్వీకరించబడవు. ఈ నోటిఫికేషన్ ను అమలు చేయుటకు మరియు నిలుపుదల చేయుటకు జిల్లా నియామకపు కమిటీ, పశ్చిమ గోదావరి జిల్లా వారికి పూర్తి అధికారము కలదు.

పోస్టు పేరు	ఖాళీల సంఖ్య	విద్యా అర్హతలు	అనుభవం	కేటగిరీ	వేతనం
పబ్లిక్ హెల్త్ వర్కర్	5 (ఐదు)	తెలుగు చదవడం, వ్రాయడం వచ్చి ఉండవలెను	ప్రజారోగ్య విభాగములో 3 సంవత్సరముల అనుభవం కలిగి ఉండవలెను.	OC (General)	

వయస్సు: ది. 01-04-2025 నాటికి 18 సంవత్సరాల నుండి 42 సంవత్సరాల మధ్య ఉండాలి. SC/ST/BC లకు 5 సంవత్సరాల కాలం సడలింపు ఉంటుంది.

ఎంపిక కాబడిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు మరియు సర్టిఫికెట్ వెరిఫికేషన్ **ది.25-04-2025న** నిర్వహించబడును. తదుపరి వివరముల కొరకు సంప్రదించవలసిన **ఫోన్ నెం. 7013698516.**

జిల్లా నియామకపు కమిటీ వారి తరపున

కమీషనర్,

జంగారెడ్డిగూడెం పురపాలక సంఘం.

ఆర్.ఓ.సి.నెం.1/2022-సి1, తేది: 16-04-2025

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

విశాలాంధ్ర-టి నరసాపురం: జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి దగ్గర గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని టి నరసాపురం పంచాయతీ మెట్టగూడెం గ్రామానికి చెందిన యువకుడు కోమటి స్వామి (18) మృతి చెందాడు. గ్రామానికి చెందిన కోమటి జయరాజు, హేమలత దంపతుల కుమారుడైన స్వామి తాడేపల్లిగూడెం శశి ఇంజనీరింగ్ కాలేజీలో రెండో సంవత్సరం

చదువుతున్నాడు. గురువారం తన స్నేహితులతో కలిసి భద్రాచలం ఆలయాన్ని దర్శించుకోవడానికి మారుతి డిజైర్ కారులో తాడేపల్లిగూడెం నుండి జంగారెడ్డిగూడెం మీదుగా భద్రాచలం వెళుతుండగా జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి - లక్ష్మిపురం మధ్యలో ఎదురుగా వస్తున్న లారీ ఢీకొన్న ప్రమాదంలో స్వామి అక్కడికక్కడే మృతి చెందగా నలుగురు విద్యార్థులు తీవ్రంగా గాయపడడంతో ఇద్దరు జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రిలో, మరో ఇద్దరు జంగారెడ్డిగూడెం సాయి స్ఫూర్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మిగిలిన ముగ్గురు స్వల్ప గాయాలతో బయట పడ్డారని స్థానికులు తెలిపారు.

పొగాకు రైతులకు వైసీపీ పరామర్శ

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : జంగారెడ్డిగూడెం మండలం ఎ. పోలవరం పంచాయతీ చినవారిగూడెం గ్రామంలో బుధవారం రాత్రి దాకవరపు అర్జున్‌రావు, దాకవరపు రవికృష్ణలకు చెందిన రెండు పొగాకు బ్యారన్లు అగ్నికి

ఆహుతయ్యాయి. రెండు బేరన్లు,రెండు రేకుల షెడ్లు (రేకుల పందుర్లు) పూర్తిగా కాలి నేలమట్టమయ్యాయి. నష్టపోయిన రైతులు దాకవరపు అర్జున్‌రావు, దాకవరపు రవికృష్ణలను వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి జెట్టి గు రునాథరావు పరామర్శించి పంట నష్టం ఎంత,ఎలా జరిగిందని తెలుసుకున్నారు . సుమారు 20 లక్షల రూపాయలు పొగాకు పంట నష్టం జరిగిందని, రెండు బేరన్లు కలిపి ఎనిమిది లక్షల రూపాయలు నష్టం జరిగిందని ఆయనకు తెలియజేశారు. రైతులను పరామర్శించిన వారిలో ఏ పోలవరం సర్పంచ్ బుద్దాల సీతారాముడు, మాజీ జెడ్పిటిసి సభ్యులు ముప్పిడి శ్రీనివాసరావు, తాడ్వాయి మాజీ సొసైటీ అధ్యక్షులు కనికళ్ళ ప్రసాద్, బుద్దాల నాగేంద్రం, బుద్దాల సత్యనారాయణ, బండారు సూరిబాబు, బండారు ప్రసాద్, దాకవరపు వెంకటేశ్వరరావు, నెల్లూరు గంగరాజు, వీరవల్లి సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ రెడ్ క్రాస్ రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - పాలకొల్లు : కలెక్టర్ సి.నాగరాణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పశ్చిమగోదావరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ శాఖల నుండి చేస్తున్న రక్త సేకరణలో భాగంగా పాలకొల్లు మండల పరిషత్ కార్యాలయంలో బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఈ బ్లడ్ డొనేషన్ క్యాంపు జరిగినట్లు జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు పాలా శ్రీనివాస్ తెలిపారు.



పాలకొల్లు, యలమంచిలి, ఆచంట పోడూరు, మండలాల నుండి పంచాయితీ సెక్రటరీ లు, సచివాలయం సిబ్బంది సమిష్టిగా హాజరై స్వచ్ఛందంగా బ్లడ్ ను, డొనేట్ చేశారు. జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు పాలా శ్రీనివాస్, పాలకొల్లు మండల సెక్రటరీల అధ్యక్షుడు బంగారు శివ రామకృష్ణ తదితరులు ముందుగా బ్లడ్ డొనేట్ చేసి అందరిలోనూ ఉత్తేజం నింపారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ రక్తదాన శిబిరాన్ని ఎంపిడిఓ ఉమా మహేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. డిప్యూటీ ఎంపీ డీవో మూర్తి బాబు, పాలకొల్లు మండల ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరి బాబు, రెడ్‌క్రాస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర -కొత్తపేట : విపత్తులు- ప్రమాదాలు జరిగేట ప్పుడు వెంటనే ఏ విధంగా స్పందించాలి! దాని వలన జరిగేమేలు, ప్రతివారు ప్రమాదాలు జరగకుండా ఎలా రక్షించుకోవాలో! అగ్నిమాపక అధికారి టి శ్రీనివాస్ విద్యార్థులకు చక్కగా వివరించారు. స్థానిక భాష్యం స్కూల్ ఆవరణలో అగ్నిమాపక వరోత్సవాలు సందర్భంగా ప్రమాదాలు జరిగేట ప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రాక్టికల్‌గా చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ప్రిన్సిపాల్ జె శ్రీనివాస్, ప్రిన్సిపాల్ ఎం లోకేశ్వరరావు, చాంప్స్ ప్రిన్సిపాల్ ఎన్ రమా జ్యోతి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

"వికాస" ఆధ్వర్యంలో 19న జాబ్‌మేళా

విశాలాంధ్ర - కాకినాడ : "వికాస" ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ శనివారం "ఆర్‌వివిఎస్‌జెఆర్‌బి జెడ్‌పిపి గరల్స్ హైస్కూల్, పెంటకోట రోడ్డు తుని"లో "మిని జాబ్‌మేళా" నిర్వహిస్తున్నారు. ఈ జాబ్‌మేళాలో ఈ పాల్గొను కంపెనీలు ఐసాన్ ఎక్స్‌పీరియన్సెస్, స్కయిగార్డ్ ఎలక్ట్రానిక్స్, సినర్జి యాక్టివ్ ఇన్‌గ్రీడియంట్స్ ప్రై.లి. ఇసుజు మోటార్స్, హోండాయ్ మోబీస్, ఇన్‌ఫ్లోమా, యాక్ట్, హోండాయ్ గ్లోవీస్, పానాసోనిక్, ఫాక్స్‌కాన్ కంపెనీల్లో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. ఈ ఉద్యోగాలకు ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, డిప్లొమా, బి ఫార్మసి, ఎం ఫార్మసీ & ఎంఎస్‌సి ఉత్తీర్ణులైన 30సం.లోపు అభ్యర్థులు అర్హులు. పై ఉద్యోగాలకు నెలకు రూ.13వేలు నుంచి రూ.20వేలు వరకు జీతం+ఇన్సెంటివ్స్ భోజనం & రవాణా సౌకర్యం ఆయా ఉద్యోగాలను బట్టి ఉంటుంది. ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈనెల 19వ తేదీ శనివారం "ఆర్‌వివి ఎస్ జెఆర్‌బి జెడ్‌పిపి గరల్స్ హైస్కూల్, పెంటకోట రోడ్డుతుని వద్ద ఉదయం 9గం.లకు సర్టిఫికెట్స్ జెరాక్స్‌లతో హాజరుకావలెను. మరిన్ని వివరాలకు 7799376111,డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. వికాసజాబ్స్.కం సంప్రదించవలెను.

ఎల్ఐసి ఉద్యోగుల వితరణ

విశాలాంధ్ర- అమ లాపురం : అమలా పురం ఎల్ఐసి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉద్యో గులు డా బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా గురువారం స్థానిక డా చిరంజీవి రాజు తోటలో ఉన్న హరి మనో వికాస్ కేంద్రా నికి (డఫ్ అండ్ డమ్)కి రూ.8వేలు విలువ గల ఆహార పదార్థాలు 75 కేజీల బియ్యం, ఆయిల్, పప్పు దినుసులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆఫీసర్స్ మడికి శ్రీరాములు, కె చక్రవర్తి, వి ప్రసన్న కుమార్, కె క్రీస్తు రాజు, కె మనోజ్ కుమార్, ఆర్ శ్రీనివాస్ నాయక్, ఇతర ఉద్యోగులు రేవు శామ్యూల్, యస్ ఏసుదాసు, సబ్ స్టాఫ్ కడిమి సురేష్, ఉందుర్తి శ్రీనివాస్, గంటి సత్యనారాయణ మొదలగు వారు పాల్గొన్నారు.

ఆర్ డబ్ల్యుఎస్‌లో అవుట్సోర్సింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకం - ఎస్ ఈ (ఆర్ డబ్ల్యు ఎస్) బీవీ గిరి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : తూర్పు గోదావరి జిల్లా లోని తాగు నీరు పారిశుధ్య మిషన్ (ఐబోవీ) నందు సుమారుగా ప్రతి నెల రూ.20 వేలు పారితోషి కంతో, ప్రారంభంలో 11 నెలల కొరకు తదుపరి పొడిగించే పద్దతిన కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు నిర్వహణ సమాచార వ్యవస్థ (MIS), ఘన వ్యర్థాల నిర్వహణ (SWM), ద్రవ వ్యర్థాల నిర్వహణ (LWM) కన్సల్టెంట్ ఓకొక్క పోస్టు చొప్పున మరియు అకౌంటెంట్ కం డేటా ఎంట్రీ ఆపరేటర్ ఒక పోస్ట్ లకు డిగ్రీ విద్య అర్హత మరియు 2 నుండి 5 సం॥రాల అనుభవం కలిగిన తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని అబ్యార్డులనుండి దరఖాస్తులు అహ్వానిం చబడుచున్నవి. దరఖాస్తులు ఈ కార్యాలయమునకు సమర్పించవలసిన చివరి తేది 25-04-2025. తదుపరి వివరముల కొరకు జిల్లా గ్రామీణ నీటి సరఫరా ఇంజనీరింగ్ అధికారి వారి కార్యాలయం, లాలా చెరువు, రాజమహేంద్రవరం వారిని స్వయంగా లేదా ఫోన్ 9492122355ను సంప్రదించగలరు.

సమస్యలు పరిష్కరించటంలో ఎస్టీయూ ముందంజ

విశాలాంధ్ర-దేవరపల్లి: రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎస్టీయూ దేవరవరపల్లి శాఖ ఆవిర్భావం ఉపాధ్యాయుల సమస్యలను తీర్చడంలో ఎస్టీయూ యూనియన్ ముందు ఉంటుందని జిల్లా అధ్యక్షులు దేనియల్ బాబు అన్నారు. దేవరపల్లిలోని ఎస్టీయూ సమావేశం కొవ్వూరు డివిజన్ అధ్యక్షులు ఆంజనేయ రాజు అధ్యక్షతన జరిగింది. దేవరపల్లి మండల ఎస్టీయూ గౌరవ అధ్యక్షులుగా చల్లా క్రిష్ణ, అధ్యక్షు లుగా కాటంబాబు, ప్రధాన కార్యదర్శిగా సిరిశెట్టి ఈశ్వరరావు, కోశాధికారిగా ఎస్కే భాషా, ఉపాధ్య క్షులుగా టీవీఎస్ రాంప్రసాద్, మహిళా కార్యదర్శిగా ప్రేమకుమారి, జిల్లా కౌన్సిలర్‌గా కిరణ్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యాక్షులు జాకబ్ రాష్ట్ర నాయకులు త్రినాథ్, జిల్లా ప్రధానకార్యదర్శి లక్ష్మణ్, మహిళా కార్యదర్శులు సునీత శైలజ కొవ్వూరు, తాళ్లపూడి, కోరుపల్లి ఎస్టీయూ నాయకులు పాల్గొన్నారు.

పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి : బుసాల

విశాలాంధ్ర - జగ్గంపేట : కూటమి ప్రభుత్వం గర్భిణీలకు, బాలింతలకు ఆరోగ్యాన్ని ఇచ్చే పౌష్టికాహారాన్ని అందిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని రాజపూడి సర్పంచ్ బూసాల విష్ణుమూర్తి కోరారు. ఐసీడీఎస్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పౌష్టికాహార మాసోత్సవంలో భాగంగా గురువారం మండలంలోని రాజపూడి అంగన్వాడీ కేంద్రం వద్ద 6 నెలల పిల్లలకు అన్నప్రాసన, గర్భిణీలకు శీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాజెక్టు అధికారిణి ఎమ్ పూర్ణిమ పాల్గొని మాట్లాడుతూ గర్భిణి దాల్చిన నాటి నుండి రెండు సంవత్సరాల కాలాన్ని వెయ్యి రోజుల కాలంగా గుర్తించడం జరిగిందన్నారు. ఈ కాలంలో తీసుకునే పౌష్టికాహారం బిడ్డ ఆరోగ్యాన్నీ జీవిత కాలం సంరక్షిస్తుందన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి రేఖా బులిరాజు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ నర్సింహామూర్తి, రాజపూడి సెక్టార్ సూపర్ వైజర్ ఎస్ అమ్మాజీ, హెల్త్ సిబ్బంది భవాని, పండమ్మ, లక్ష్మీ, అంగన్వాడీ కార్యకర్తలు శ్రీలక్ష్మీ, సుబ్బలక్ష్మి, కృష్ణవేణి, హెల్పర్ అప్పలరాజు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు కాటా పరీక్ష టాప్ లెవెల్2 లో మంచి ప్రతిభ కనబరిచారు. స్కూల్ విద్యార్థి కే అర్షత్ జయ రాం బి సాయి పవన్ ఐ జోషిత్ సత్యానంద జి జ్ఞాన విజయ పి సుష్మ మహతి నగదు బహుమతి అందుకున్నారు ఈ సందర్భంగా శ్రీ చైతన్య స్కూల్లో గురువారం జరిగిన అభినందన కార్యక్రమంలో ఏజీఎం పార్థసారథి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు పోటీ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులను ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఇదేవిధంగా ఐఎన్‌టిఎస్ ఓ లెవెల్2 లో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న పి ఆరాధ్య నాయుడు డి ప్రణీత్ బి ప్రణీత్ అభిరామ్‌లకు గోల్డ్ మెడల్ సర్టిఫికెట్లు ట్యాబ్ ఇచ్చి సత్కరించారు. శ్రీ చైతన్య స్కూల్ ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

ఆదిత్య పాఠశాలలో అగ్నిమాపక వారోత్సవాలు

విశాలాంధ్ర-అమలాపురం : స్థానిక ఆదిత్య స్కూల్ కామన గరువులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ అద్వర్యంలో అగ్నిమాపక శాఖ వారోత్సవాలు గురువారం అత్యంత ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ఆదిత్య స్కూల్ ప్రిన్సిపాల్ రామ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ సుధ అధ్యక్షతన జరిగిన అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా అమలాపురం స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కేవీ మురళీ కొండబాబు అగ్నిప్రమాదాల నివారణ గురించి చాలా వివరంగా విద్యార్థినీ, విద్యార్థులకు పాఠశాల సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొండబాబు గృహములు అపార్ట్మెంట్స్ నందు ఎల్‌పీజి గ్యాస్ వాడుటలో తీసుకోవలసిన జాగ్రత్తలు, విద్యుత్ ప్రమాదాల నివారణ వాటి నుండి ఎలా తప్పించుకోవాలో అగ్నిమాపక సిబ్బంది ద్వారా విద్యార్థినీ, విద్యార్థుల ద్వారా వివిధరకాల ప్రదర్శనలు నిర్వహించి సురక్షితంగా ఎలా కాపాడుకుని బయటపడాలో సూచించారు. ఈ కార్యక్రమంలో అమలాపురం స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కేవీ మురళీ కొండబాబు, ఎల్‌ఎఫ్ ఎం బలరాం, డి నూకరాజు, ఆర్ క్రాంతికుమార్, అగ్నిమాపక సిబ్బంది, ఆదిత్య స్కూల్ ప్రిన్సిపాల్ రామ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి సుధ, సిబ్బంది పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులను, సిబ్బందిని ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ ఎన్ శేషారెడ్డి డైరెక్టర్ శృతిరెడ్డి అభినందించారు.

రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే చినరాజప్ప

విశాలాంధ్ర-సామర్లకోట : సామర్లకోట రైతు భవన్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, గురువారం ప్రారంభించారు. కలెక్టర్ షాన్మోహన్ ఆదేశాలపై తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం ఈ ప్రత్యేక రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ఆఫీసు సిబ్బంది, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరు మార్కెటింగ్ చైర్మన్‌గా నాదెండ్ల

విశాలాంధ్ర - చాగల్లు: కొవ్వూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా చాగల్లు మండల అధ్యక్షుడైన నాదెళ్ల శ్రీరామ్ చౌదరి నీ వరించింది. ఈయన 2014 నుంచి 2017 వరకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా తెలుగునాడు సాంకేతిక విభాగానికి జిల్లా అధ్యక్షుడిగా పని చేయడమే కాకుండా అనంతరం ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు బాదుడే బాదుడు, రైతు పాదయాత్ర కార్యక్రమాలలో తనదైన పాత్ర పోషించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తగా మొదలైన ప్రస్థానం ఈరోజు కమిటీ చైర్మన్‌గా ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు. కూటమి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులను ఎమ్మెల్యే అభినందన

విశాలాంధ్ర-రావులపాలెం : ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్‌లో విజేతలుగా నిలిచిన రావులపాలెం శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభినందించారు. ఇటీవల జరిగిన ఈ పరీక్షలలో గ్రాండ్ ప్రైజ్‌గా ల్యాప్ టాప్ గెలుచుకున్న సజ్జా హర్షద్ ను, మొదటి బహుమతిగా టాబ్‌ను అందుకున్న నంబు వివి సాయి రిత్విక్‌ను ఎమ్మెల్యే దుశ్శాలువాతో సత్కరించి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలని ఎమ్మెల్యే సత్యానందరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ఇంచార్జ్ నరేష్, ప్రిన్సిపాల్ జగదీష్, జి శివరాం, కె ప్రసాద్, వైఎస్ఎన్ మూర్తి, రాజు, ప్రభాకర్, కుమారి తదితరులు పాల్గొన్నారు.

రఘుదేవపురం ఆశీల పాట నిర్వహణ

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలో గల మేజర్ పంచాయతీ అయినా రఘుదేవపురం గ్రామ పంచాయితీ సచివాలయంలో గురువారం పంచాయితీ కార్యదర్శి వీరేంద్ర ఆధ్వర్యంలో ఆశీల పాట నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి వీరేంద్ర విశాలాంధ్ర ప్రతినిధితో మాట్లాడుతూ రఘుదేవపురం గ్రామ పంచాయతీ పరిధిలో 2025-26 సవంత్సరానికి గాను ఆశీల పాట నిర్వహించగా కాపా దుర్గా ప్రసాద్ అనే ఆసామి 81వేల రూపాయలకు వేలం పాట దక్కించుకున్నారు అని అన్నారు. దీనిలో భాగంగా చిరు వ్యాపారులు అనగా వేన్ 50, ఆటో 20, సైకిల్ 10, నాన్ వెజ్ దుకాణాలు వారానికి 100 మొదలగునవి ఉన్నాయన్నారు. కావున చిరు వ్యాపారులు అందరూ పాట దారుడికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, లాల్, పండి రాధాకృష్ణ, జి ఎమ్ సి బాలయోగి తదితరులు పాల్గొన్నారు.

ఓఎన్జీసీ స్థానిక ప్రాంతాల అభివృద్ధికి కృషిచేయాలి

ఓఎన్జీసీ సంస్థను డిమాండ్ చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు

విశాలాంధ్ర - ఆలమూరు : ఓఎన్జీసీ సంస్థ ద్వారా స్థానిక ప్రాంతాల అభివృద్ధిని చేసుకోవడం మా హక్కు అని, అభివృద్ధిని చేసి తీరాలని మండలం లోని కొత్తూరు సెంటర్ వద్ద ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జరిగిన ప్రజాభి ప్రాయ సేకరణ కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8110 కోట్ల రూపాయల ప్రాజెక్టుకు సంబంధించి ఓఎన్జీసీ సంస్థ కార్యకలాపాలు నిర్వహించడానికి చేస్తున్న ప్రజాభిప్రాయ సేకరణలో అభిప్రాయాలను సేకరించి వాటిని పరిశీలించాల న్నారు. సంస్థ కార్యకలాపాల విలువను బట్టి స్థానిక ప్రాంతాల అభివృద్ధికి ఇవ్వాల్సిన వాటా హక్కును ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. అలాగే స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రామాల అభివృద్ధి కోసం కోరిన మేరకు నిధులను మంజూరు చేయాలని కోరారు. సంస్థ కార్యకలాపాలు ప్రారంభించడానికి రైతుల నుండి భూములు లీజుకు తీసుకుంటున్నారని పని పూర్తయ్యాక రైతులను సంస్థ పట్టించుకోవడం లేదన్నారు. మరలా ఆ భూములు రైతులకు ఉపయోగకరంగా ఉండటం లేదని దాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులకు పూర్తి న్యాయం చేయాలని ఓఎన్జీసీ అధికారులను కోరారు. అనంతరం కొత్తపేట నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు 84.96 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని ఓఎన్జీసీ అధికారు లకు ఎమ్మెల్యే సత్యానందరావు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలి

- పులిమేరులో రైతుకూలీల ధర్నా, రోడ్డుపై బైఠాయింపు

విశాలాంధ్ర - పెద్దాపురం : వరి పంట రైతుకు గిట్టుబాట ధర కల్పించి దళారులు దోపిడిని అరికట్టాలని ఏపీ రైతుకూలీ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వల్లూరి రాజుబాబు, బి రమేష్‌లు డిమాండ్ చేశారు. మండలంలోని పులిమేరు గ్రామంలో గురువారం రైతులకు మద్దతుగా ప్రత్తిపాడు సామర్లకోట రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్బికే కేంద్రాల్లో సత్వరమే సీఎంఆర్ ఓపెన్ చేసి ధళారి వ్యవస్థను కట్టడి చెయ్యాలన్నారు. అరుగాలం శ్రమించి పంట చేతికొచ్చే సమయానికి ఆర్బికేల్లో సీఎంఆర్ ఓపెన్ కావడంతో లేదని, ప్రైవేట్ మిల్లర్లు సిండికేట్ అయ్యి తక్కువ ధరకు ధాన్యాన్ని కొని రైతులకు తీవ్ర నష్టం కల్గిస్తున్నారన్నారు. జిల్లా అధికారులు ఆర్బికేల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నాయంటున్నారే తప్పా అవి దళారులకు కొమ్ము కాస్తున్నాయన్నారు. సత్వరమే రైతుకు గిట్టుబాటు ధర కల్పించి దళారుల దోపిడిని అరికట్టాలని లేని పక్షంలో ఆందోళన మరింత విస్తృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు కడితి సతీష్, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు మడికి సత్యం, కర్నాకుల రామలింగేశ్వరరావు, సత్తిబాబు, బీడీల నాగేశ్వరరావు, వర్దనపు శివాజీ, దాకే నాగరాజు, దాకే సులేమాను, కొండపూడి వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

కడియపుసావరంలో అభివృద్ధి పనులకు ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే గోరంట్ల ప్రారంభోత్సవాలు

విశాలాంధ్ర - కడియం : గ్రామాల్లో అభివృద్ధి కోసం ఒక లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని, పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. ఈరోజు కడియం మండలం కడియపు సావరం గ్రామంలో 43.60 లక్షల రూపాయలతో నిర్మించిన పంచాయితీ భవనం, ఎస్సీ పేట నందు 56.71 లక్షల రూపా యలతో నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్, వడ్డీ వీరభద్రరావు కాలనీ నందు 49.90 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్, 8 లక్షల రూపాయలతో నిర్మించిన సి.సి రోడ్ మరియు ఏపీ పేపర్ మిల్ వారు సహకారంతో 10 లక్షల రూపాయల నూతన ట్రాక్టర్ ను ఎం.పీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, పేపర్ మిల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ముఖేష్ జైన్ ప్రారంభోత్సవం చేశారు. మరియు దామిరెడ్డిపల్లి గ్రామంలో 54.70 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్, 8 లక్షల రూపాయలతో నిర్మించిన సి.సి రోడ్ అలాగే వీరవరం గ్రామంలో 49.90 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్, మొత్తం కలిపి 2.81 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను ప్రారంభించారు. వరగోగుల సత్యనారాయణ, కలిదిండి గోవింద్, నాగిరెడ్డి రామకృష్ణ, అన్నందేవుల కోదండ రాముడు, ఆదిమూలం సాయి, నేతల పాపారావు, వర గోగుల రుద్రయ్య, శీలం రవి, పాతూరి రాజేష్, పడమటి పట్టాభి, దంతంశెట్టి శ్రీను, పాల్గొన్నారు.

సీహెచ్ఓ హక్కులను పరిరక్షించాలి

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద శాంతియుత నిరసన
- రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్

విశాలాంధ్ర - ఆలమూరు : గ్రామీణ ప్రాంతాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ భారత్ మందిరాల్లో వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సిహెచ్ఓ)ల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని మండలంలోని పెదపళ్ల, చొప్పెల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద గురువారం సిహెచ్ఓలు శాంతియుత నిరసనను తెలియజేశారు. దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరిం చాలంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఉన్నత విద్యను అభ్యసించి చాలీ చాలని వేతనాలతో జీవనం గడుపుతూ ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్న సిహెచ్ఓలు అనుభవిస్తున్న కడుపు కోతను, మానసిక వేదనను గుర్తించి తమ కుటుంబా లను అన్ని విధాలుగా ఆదుకోవాలంటూ నినాదాలు చేశారు. తమ న్యాయ బద్ధమైన డిమాండ్లపై ప్రభుత్వం సత్వరం స్పందించకుంటే భవిష్యత్‌లో తమ ఆందోళనను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు కె శ్రీకాంత్, డి సాయికిషోర్‌కు అందజేశారు.

20 లీటర్ల సారా స్వాధీనం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ప్రత్తిపాడు ప్రొహిబిషన్ ఎక్సైజ్ సర్కిల్ స్టేషన్ పరిధిలో ఏలేశ్వరం మండలంలో అప్పనపాలెం గ్రామంలో నాటు సారా అమ్ముతున్నట్టు సమాచార రావడంతో దాడి చేయగా ఇరవై లీటర్లు సారా స్వాధీనం చేసుకోగా ముద్దాయి పరారైనట్లు కేసు నమోదు చేసినట్లు ప్రత్తిపాడు ఎక్సైజ్ సీఐ పి శివ ప్రసాద్ తెలియజేశారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ పున్నం వంశీ రామ్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి, ఒకరి పరిస్థితి విషమం

మరో 7గురికి గాయాలు

విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం రూరల్ : మండలంలోని తాడువాయి శివారు తల్లాడ- దేవరపల్లి జాతీయ రహదారి పై గురువారం ఉదయంజరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మరణించగా మరో ఏడుగురు గాయ పడ్డారు. తీవ్రంగా గాయపడ్డ యుకుడిని ఏలూరు తరలించారు. మిగతా వారు ఇక్కడే శికిత్స పొందుతున్నారు. తాడేపల్లిగూడెం నకు చెందిన శశి ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థులు 8 మంది కలిసి ఒకే కారులో భద్రాచలం వెళుతున్నారు. భద్రాచలానికి చెందిన ఒక విద్యార్థి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనేందుకు ఈ 8మంది విద్యార్థులు భద్రాచలం తోటి విద్యార్థి ఇంటికి వెళుతున్నారు. అయితే మార్గ మధ్యలో అటువైపుగానే వెళుతున్న లారీ ఢీకొట్టడంతో ప్రమాదానికి గురయ్యారు. 8 మంది విద్యార్థుల్లో టీ నర్సాపురం గ్రామానికి చెందిన కోమటి స్వామి అనే విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందాడు. హేమంత్ అనే విద్యార్థి పరిస్థితి విషమంగా ఉండడంతో ఏలూరు తరలించారు. సిహెచ్ రాములు, ప్రమోద్ అనే ఇద్దరు విద్యార్థులు జంగారెడ్డిగూడెం సాయి స్ఫూర్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మిగతా బెల్లం బాలాజీ, సిహెచ్ శ్రీనివాస్, డి నరేష్, గరికపాటి హరిహరన్ 4గురు విద్యార్థులు మోస్తరు గాయాలతో బయటపడినట్లు తాడువాయి వీఆర్వో తెల్లం రాజశేఖర్ తెలిపారు. మృతి చెందిన విద్యార్థి కోమటి స్వామిని పోస్టుమార్టం నిమిత్తం జంగారెడ్డిగూడెం ఆస్పత్రికి తరలించారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్దే లక్ష్యం

విశాలాంధ్ర - పెదపూడి/అనపర్తి : గ్రామీణ ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళుతుందని గ్రామాల్లోని ప్రజల మౌలిక వసతులకు ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుం దని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం గొల్లల మామిడా డలో రూ.1 కోటి 88 లక్షల వ్యయంతో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. అదే విధంగా పెద్దాడ, పెదపూడిలో కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన, నిర్మించే పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే నల్లమిల్లి శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు చేశారు. జుత్తుక సూర్యకుమారి, రావాడ నాగు, సత్తి దేవదాన రెడ్డి ఇంకా పలువురు ఎన్‌డిఏ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ కాకినాడలో స్పోర్ట్స్ డే సెలబ్రేషన్స్

కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్, ఐపీఎస్

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ, కాకినాడ జేఎన్టీ యూ-కే స్పోర్ట్స్ డే సెలబ్రేష న్స్‌కు కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్, ఐపీఎస్, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ సమాజంలో విద్యార్థులు పోటీ పరీక్షల్లో పాల్గొనే వారి సంఖ్యను చూసి భయపడుతు న్నారని, కానీ ఉన్న ఉద్యోగాల్లో నాకు కావాల్సింది ఒకటేనని గుర్తు చేసుకుని, పోటీ పరీక్షలకు సంసిద్ధం అయ్యి విజయం సాధించాలన్నారు. కార్యక్రమంలో జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్, ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్లు, అధ్యాపకులు, క్రీడాకారులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం క్రీడలలో విజయం సాధించిన వారికి బహుమతులు అందజేశారు.

కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల నిరసన

విశాలాంధ్ర - అల్లవరం : బెండమూర్లంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద కమ్యూనిటీ హెల్త్ ఆఫీస ర్లు వారి హక్కులకోసం నిరసన తెలియజేసారు. ఆయుష్మాన్ భారత్‌లో భాగం అయిన తమని రెగ్యులర్ చెయ్యాలి అని, పెండింగ్‌లో వున్నా ఇన్సెంటివ్‌లను విడుదల చెయ్యాలి అని, తమకు ఉద్యోగ భద్రత కల్పిం చాలి అని, జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులతో సమానంగా ఈపీ ఎఫ్‌ఓను పునరుద్ధించాలి అని ప్రభుత్వానికి విన్నావించుకున్నారు. ఇది మా నిరసన కాదని 6 సంవత్సరాల నుండి మా ఆవేదన అని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రైతు సేవ కేంద్రాల్లో ధాన్యానికి మద్దతు ధర

విశాలాంధ్ర - కాజు లూరు : కాజులూరు మండల రైతు సేవ కేంద్రలలో ధాన్యానికి మద్దతు ధర లభిస్తుందని, మండల వ్యవసాయ అధికారి వి అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా పల్లిపాలెంలో వ్యవసాయ అధికారి అశోక్ మాట్లాడుతూ కాజులూరు మండలంలో 21 రైతు సేవ కేంద్రాల్లో, దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, రైతులు తమ ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాల్లో అమ్ముకుంటే 75 కేజీల, ధాన్యానికి రూ.1725 చెల్లించడం జరుగుతుంద న్నారు. అనంతరం గురువారం మండల పరిధిలోని పల్లిపాలెం కోలంక పెదలంక గ్రామాల్లో ధాన్యాన్ని పరిశీలించి, తేమ 17 శాతం లోపు ఉండాలని, ప్రతి రైతు ధాన్యాన్ని పూర్తిస్థాయిలో ఆరపెట్టినట్లయితే మద్దతు ధర లభిస్తుంది ఆయన అన్నారు. రైతులకు అదనపు ఆదాయం చేకూర్చేందుకు సబ్సిడీపై అపరాలు అందించడం జరుగుతుందని, రైతులకు కావలసిన అపరాలు రైతు సేవ కేంద్రాలలో లభిస్తాయన్నారు. రైతు సేవ కేంద్రంలో మద్దతు ధరపై కౌలు రైతులకు కరపత్రాలు, అందించారు. ఈ ధాన్యం పరిశీలనలో సచివాలయ వ్యవసాయ శాఖ సహాయకులు అనివిళ్ళ ప్రకాష్, దుర్గాప్రసాద్ పలువురు రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థిని సత్కరించిన కలెక్టర్

విశాలాంధ్ర - కాకినాడ : పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని జ్యోతుల సాయి జ్యోతిని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో 983 మార్కులు సాధించి కాకినాడ జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మొదటి స్థానం సాధించిన సందర్భంగా గురువారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సాయి జ్యోతి సత్కరించి రూ.పదివేల చెక్కును అందజేశారు. ఇదే పట్టుదలతో ఉన్నత చదువులు అభ్యసించి మంచి స్థానానికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా సాయి జ్యోతికి సూచించారు. సాయి జ్యోతి చదువుకోవడానికి చక్కటి ప్రోత్సాహాన్ని అందించిన తల్లిదండ్రులను, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌ను జిల్లా కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో గొల్లప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నితిపూడి గోవిందు, తల్లిదండ్రులు సత్తిబాబు, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

ఇదేమి పొత్తు ధర్మం....

కొమ్మిన ఆవేదన....

విశాలాంధ్ర - నిడదవోలు : కూటమి ప్రభుత్వంలోని జనసేన పార్టీ టిడిపి పట్ల వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ పట్టణ టిడిపి అధ్యక్ష పదవికి టిడిపి పట్టణ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు రాజీనామా చేశారు. పట్టణంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ కార్యక్రమాలకు టిడిపి నాయకులకు సమాచారం ఇవ్వకపో వడంతో పాటు, సమిష్టిగా తీసుకోవాల్సిన నిర్ణయాలను జనసేన పార్టీ నిర్ణయాలుగా తీసుకోవడంతో మనస్థాపం కలిగించడం రాజీనామాకు కారణమయ్యింది. నాటి వైసిపి ప్రభుత్వం రాష్ట్రానికి మూడు రాజధాను లను ప్రకటించడాన్ని నిరసిస్తూ రాజధాని అమరావతి రైతులు చేపట్టిన మూడు రాజధానులు వద్దు అమరావతి ముద్దు అంటూ చేపట్టిన పాద యాత్ర నిడదవోలు చేరుకున్న సందర్భంగా వికృత చేష్టలతో యాత్రను అడ్డుకునేందుకు ప్రయత్నించిన నాటి వైసిపి నాయకులను జనసేన పార్టీలో చేర్చుకోవడం మనస్థాపానికి గురిచేసిందని ఇటువంటి పరిస్థితుల్లో టిడిపిని నమ్ముకున్నా కార్యకర్తలకు న్యాయం జరగదని, అటువంటి పరిస్థితుల్లో అధ్యక్ష స్థానంలో కొనసాగడం బాధ కలిగించడం కూడా రాజీనామా ఒక కారణం అయ్యిందని. నియోజకవర్గం నిడదవోలు పట్టణ అధ్యక్షులుగా 15 సంవత్సరాల సుదీర్ఘ కాలం రాజకీయాల్లో ఉన్నటువంటి కొమ్మిన వెంకటేశ్వరరావు టిడిపి అధ్యక్ష పదవికి రాజీనామా పొత్తులో ఉన్న పార్టీలకు కొంత ఇబ్బంది కలిగించక తప్పదు. గతంలో వైసీపీలో ఉన్నటువంటి కొందరు నాయకులు ఇప్పుడు కూటమిలోని జనసేనలో చేరి పెత్తనం చలాయించడంతో టీడీపీ అధ్యక్ష పదవికి కొమ్మిన వెంకటేశ్వరరావు రాజీనామా చేశారు.

వాడపల్లి ఆలయంలో అభివృద్ధి పనులు స్థపతి డిప్యూటీ కమిషనర్ పరిశీలన

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కోనసీమ తిరుమలగా ప్రసిద్ది చెందిన ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను గురువారం స్థపతి డిప్యూటీ కమిషనర్ పి పరమేశప్ప పరిశీలించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావుతో కలిసి ఆలయ పరిసరాల్లో జరుగుతున్న వివిధ పనులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆలయ ముఖద్వార నిర్మాణం చేసేందుకు అనువైన ప్రదేశాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. అలాగే అభివృద్ధి పనుల్లో భాగంగా చేపట్టిన కోనేరు నిర్మాణం, భక్తుల సౌకర్యార్థం నూతనంగా నిర్మిస్తున్న టాయిలెట్స్ పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగమ సలహాదారు ఖండవిల్లి సూర్యనారాయణాచార్యులు, డిఈ శ్రీనివాసరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వం యాప్ ద్వారా సేవలు పొందండి

ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు

విశాలాంధ్ర - తాళ్లరేవు : కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం పి మల్లవరం పంచాయతీలో మన మిత్ర ప్రజల చేతిలో ప్రభుత్వం (వాట్సాప్ గవర్నెన్స్) యాప్‌కు సంబంధించిన కరపత్రాలను ముమ్మిడి వరం నియోజకవర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు అధికారికంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా సుబ్బరాజు మాట్లా డుతూ యువగళం పాదయాత్రలో నారా లోకేష్ అనేక మంది ప్రభుత్వ సేవలు వినియోగించుకోవడంలో పడిన ఇబ్బందులు వినతిపత్రం ద్వారా అందజేశారు. అందులో పుట్టిన ఆలోచనే మన మిత్ర యాప్ అని అన్నారు. ప్రతీ కుటుంబం 9552300009 వాట్సాప్ నెంబర్ మన ఫోన్‌లో రిజిస్టర్ చేసుకుని ఆ నెంబర్‌కు హాయ్ మెసేజ్ గానీ, వాయిస్ మెసేజ్ పంపి మనకి కావలసిన సుమారు 250 పైబడి ప్రభుత్వ సేవలు తగిన రుసుము చెల్లించి పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి ధూళిపూడి వెంకటరమణ, సర్పంచ్ పంపన రామకృష్ణ, యంపిటిసి నాగేంద్ర ప్రసాద్, కార్యదర్శి సూరంపూడి వెంకటరమణ, ఉంగరాల వెంకటేశ్వరరావు, గుత్తుల వెంకటరమణ, విళ్ళ సత్యనారాయణ, వీర, దున్న సుబ్రహ్మణ్యం, బళ్ళ చిరంజీవి, పితాని విష్ణు, క్రాంతి, సత్యవతి, దడాల సత్తికొండ, ధూళిపూడి వీవెం సుబ్బారావు, వెంటపల్లి పురుషోత్తం సచివాలయం సిబ్బంది శ్రీమన్నారాయణ, విజయ్, అజయ్, రాజశేఖర్, పితాని వీరబాబు, ధూళిపూడి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ టవర్ పునరుద్ధరించకుంటే ప్రజాగ్రహం ఎదుర్కోక తప్పదు

విద్యుత్ శాఖ సీఎండికి ఆక్వా ఫెడరేషన్ తుర్పవటపల్లి నాగభూషణం హెచ్చరిక

విశాలాంధ్ర - అమలాపురం : భారీ గాలుల వల్ల 132 ప్రధాన లైను పూర్తిగా కూలిపోయిందని చెప్పి గత మూడు రోజులుగా దానిని పునరుద్ధరించకుండా అధికారులు కాలయాపన చేస్తే రైతుల ఆగ్రహాన్ని చవి చూడాల్సి ఉంటుందని ఆక్వా ఫెడరేషన్ ముఖ్య సలహాదారు తుర్పవటపల్లి నాగభూషణం ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ విద్యుత్ అధికారుల ప్రవర్తన రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దానివల్ల విద్యుత్ సరఫరా లేక రైతులు ప్రజలు విలవిలాడి పోతున్నారని, ప్రజా వ్యవస్థ అస్తవ్యస్తమైపోయిందని అన్నారు. అయినప్పటికీ విద్యుత్ శాఖ అధికారులకు చీమకుట్టినట్టైనా లేదని నాగభూషణం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక టవరు పోతేనే దాన్ని పునరుద్ధరించడానికి అష్ట కష్టాలు పడుతున్న అధికారుల తీరు హాస్యాస్పదంగా ఉందని ఆయన నిరసన వ్యక్తం చేశారు. 1996 తుఫానికి వేలాది చెట్లు కోల్పోయి కోనసీమ అంధకారంలోకి వెళ్ళిపోతే అప్పటి విద్యుత్ శాఖ ముఖ్య అధికారి ప్రవీణ్ ప్రకాష్ 24 గంటల్లో పడిపోయిన చెట్లను తొలగించి సాయం త్రానికి విద్యుత్ సరఫరా ఇచ్చారని నాగభూషణం గుర్తు చేశారు. ఈ ఆక్వా పరిశ్రమకు మేజర్‌గా పవర్ వాడకము ఉన్నందున ఈ సమస్య వలన ప్రతి రైతు చాలా నష్టాలలో కురుకుపోయేలా టవర్ వర్క్ ఎమర్జెన్సీ అయినప్పుడు మాన్ పవర్‌ను పెంచి వర్క్ పూర్తి చేయాలవలసి ఉన్న కామన్ వర్క్‌గా ఆలస్యం చేయుచున్నారనీ ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేసిన చెవిటివాని ముందు శంఖం ఊదిన చందాన స్పందన లేదని నాగభూషణం ఆరోపించారు. అధికారులకు విన్నవించుకున్న ఏ విధమైన సమాధానం రానం దున సీఎండికి విజ్ఞప్తి చేస్తూ ఆక్వా ఫెడరేషన్ ముఖ్యసలహాదారు నాగభూషణం డిమాండ్ చేశారు.

వాట్సాప్ పాలన పై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర - శంఖవరం : కాకినాడ జిల్లా శంఖవరం మండలం నెల్లిపూడి గ్రామ పంచాయతీ పరిధిలో జనసేన నాయకులు తలపంటి బుజ్జి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మన మిత్ర వాట్సాప్ పాలన పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ నెల్లిపూడి గ్రామంలో ఇంటింటికి వెళ్లి వివరించే కార్యక్రమం చేసారు. వాట్సాప్ మెసేజ్ ద్వార దరఖాస్తు చేసుకోవచ్చని ప్రభుత్వ అధికారులు చుట్టూ తిరగవలసిన అవసరం లేదు అన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయంతోనే భూమికి ఆరోగ్యం

విశాలాంధ్ర - కడియం : తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం జేగురుపాడు గ్రామంలో కెపిలో భాగంగా గురువారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామసభ ఏర్పాటు చేసారు. ఈ గ్రామసభలో ఉత్తమ రైతులు పెనుమాక వెంకట్రావు, అడ్డగర్ల నాగచంద్రలను గ్రామ సర్పంచ్ యాదల సతీష్ చంద్ర స్టాలిన్ సన్మానించారు. గ్రామ రైతులకి పిఎండిఎస్ కిట్లును అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అయినవిల్లి శ్రీనివాస్, విఏ లు సుధీర్, కోటేశ్వరరావు, సీసీలు, ఎస్ హెచ్ జి మహిళలు, శాఖ కిరణ్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ టు రమణ, ప్రసాద్, ఐసిఆర్పీలు రత్నబాబు, దుర్గాప్రకాష్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

భూములు ఇచ్చిన రైతులను నిలువునా ముంచేశారు

విశాలాంధ్ర-ఆలమూరు : తమ భూములను లీజుకు తీసుకుని తమ భూముల్లో ఉన్న కోట్లాది రూపాయల విలువైన సహజ వాయువు నిక్షేపాలను తీసుకునిపోయి, తమను మాత్రం ఓఎన్జీసీ అధికారులు నిలువునా ముంచేస్తున్నారని పెదపళ్ల, తదితర గ్రామాలలో ఓఎన్జీసీ కార్యకలాపాల నిమిత్తం భూములు లీజుకు ఇచ్చిన రైతులు ఓఎన్జీసీ అధికారుల ఎదుట తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. కొత్తూరు సెంటర్లో ఓఎన్జీసీ, కాలుష్య నియంత్రణ బోర్డు ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నిశాంతి, రామచంద్రపురం ఆర్డీవో అఖిల సమక్షంలోనే ఓఎన్జీసీకి భూములిచ్చిన రైతులు ఓఎన్జీసీ అధికారుల తీరుపై తీవ్రంగా ధ్వజమెత్తారు. రైతుల తరపున పెదపళ్ళకు చెందిన తెదేపా నాయకుడు సలాది నాగేశ్వరరావు మాట్లాడుతూ ఓఎన్జీసీ అధికారులు తమకు లీజుకు భూములిచ్చిన రైతులను నట్టేట ముంచేస్తున్నారన్నారు. ఒకసారి భూములు లీజుకు తీసుకున్నాక బయట లీజు ధరలు పెరిగినా వీరు మాత్రం పాత లీజునే చెల్లిస్తున్నారన్నారు. ఓఎన్జీసీ అధికారులు రైతుల నుంచి భూములు తీసుకున్నాక ఆ రైతులకు ఏ అవసరం వచ్చినా భూమిని అమ్ముకోవడానికిగానీ, ఎవరి వద్దనైనా తనఖా పెట్టుకుని రుణం తెచ్చుకోవడానికి గానీ ఉండడం లేదన్నారు. అనంతరం రైతులంతా కల్సి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఓఎన్జీసీ అధికారులకు అందజేశారు.

ఇంటర్ విద్యార్థులకు సానా ఫౌండేషన్ మెమొంటోస్ ప్రధానం

విశాలాంధ్ర - కరప : కరప నక్క సూర్యనారాయణమూర్తి జిల్లా పరిషత్ హైస్కూల్ నందు జూనియర్ ఇంటర్ చదువుతున్న 23 మంది విద్యార్థినులు ఇంటర్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారని సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ విద్యార్థినులకు మెమొంటోస్ అందించారు. 25 జతల యూనిఫార్మ్స్ అందించమన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ సానా సతీష్ బాబు ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ సాదే ఆశాజ్యోతి, మాజీ సర్పంచ్ తాతీలు, విద్యార్థులకు మెమొంటోస్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ ఎం రమేష్, నక్క బుజ్జి, సత్యనారాయణ, శ్రీనివాస్, స్వర్ణ, సుబ్రహ్మణ్యం తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా దొరబాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట, పెద్దాపురం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ దవులూరి దొరబాబు పుట్టినరోజును పురస్కరించుకుని వైసిపి పార్టీ శ్రేణులు ఆయన పుట్టినరోజు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రసన్నాంజ నేయ నగరంలోని దొరబాబు నివాసం వద్దకు సర్పంచులు, ఉపసర్పంచులు, కౌన్సిలర్లు, పెద్దాపురం నియోజకవర్గం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా చేరుకుని గజమాలలతో దొరబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దొరబాబు ఆయన నివాసం వద్ద పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన భారీ కేక్ కట్ చేశారు. నివాసం వద్దకు చేరుకున్న కార్యకర్తలకు, నాయకులకు విందు ఏర్పాట్లు చేశారు.

పేదల సొంతింటి కల ఎప్పటికి నెరవేరుస్తారో స్పష్టం చేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్...

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం : పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి 4 లక్షల రూపాయలు కేటాయించి పేదల స్వంత ఇంటి కల తీరుస్తామన్న సీఎం చంద్రబాబు హామీ ఎప్పటికి నెరవేరుస్తారో స్పష్టం చేయాలని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు. గురువారం తాడేపల్లిగూడెం 3 వ వార్డు వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ఇళ్ళ స్థలాల అర్జీదారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భీమారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 10 నెలలు గడుస్తున్నా ఇళ్ళ స్థలాల హామీ నెరవేర్చక పోవడంతో పేదల్లో అనేక అనుమానాలు కలుగుతున్నాయన్నారు. ఈ ప్రభుత్వం పేదలకు ఇళ్ళస్థలాలు హామీ నెరవేర్చుందా అంటూ నిరాశ చెందుతున్నారన్నారు. పేదల ఇళ్ళ స్థలాల హామీ నెరవేర్చేదాకా సీపీఐ పోరాడుతుందన్నారు. ఎన్నికల్లో అధికారం కోసమే హామీ ఇచ్చాము. ఆ హామీలతో పనిలేదని భావిస్తే ప్రజలు తగిన గుణపాఠం చెపుతారని భీమారావు హెచ్చరించారు. ఇళ్ళ స్థలాల అర్జీ దారులతో దశలవారీ పోరాటానికి సీపీఐ పూనుకుంటుందన్నారు. తక్షణమే పేదల ఇళ్ళ స్థలాల హామీ నెరవేర్చాలని భీమారావు డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.సీతారాం ప్రసాద్, సీపీఐ తాడేపల్లిగూడెం పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరావు, ఏపీ మహిళా సమాఖ్య పట్టణ అధ్యక్షురాలు వద్దాది మేరీ మాట్లాడుతూ పేదల చాలీ చాలని ఆదాయాలతో ఇళ్ళ అద్దెలు కట్టలేక తీవ్ర అవస్థలు ఎదుర్కొంటు న్నారని, తక్షణమే పేదలకు ఇళ్ళ స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు కేటాయించాలని కోరారు.

గ్రంథాలయాల్ని రక్షించుకుందాం

అరసం రాష్ట్ర కార్యదర్శి వల్లూరు

విశాలాంధ్ర-నరసాపురం : సాహిత్య, సాంస్కృతిక, రాజకీయ సామాజిక వికాసానికి తోడ్పడుతున్న గ్రంథాలయాల్లో కనీస సౌకర్యాలు లేక దీనావస్థలో ఉన్నాయని గ్రంథాలయ పునరుజ్జీవనం ద్వారా వెలు గులు నింపే బాధ్యత నేటి సమాజం పై ఉందని అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివ ప్రసాద్ సూచించారు. గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక పశ్చిమ గోదావరి జిల్లా సమావేశం నరసాపురంలోని స్థానిక అల్లూరి సాంస్కృతిక వేదిక నందు నిర్వహించారు. ముఖ్య వక్తగా పాల్గొన్న వల్లూరు మాట్లా డుతూ ప్రజలు చెల్లించే ఆస్తి పన్నుల్లో 8 శాతం గ్రంథాలయ సెస్ కలిసి ఉంటుందని ఆయా నిధుల్ని గ్రంథాలయాల్లో కొత్త పుస్తకాల కొనుగోలు ఫర్నిచర్ వంటి కనీస వసతుల కల్పన, సిబ్బంది నియామకాలు కొన్నేళ్లుగా నిలిచిపోతుందని దేశ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో చేపట్టిన, సంస్కరణ ఉద్యమం గ్రంథాలయ ఉద్యమం అందించిన స్ఫూర్తితో గ్రంథాలయ పునర్వి కాస ఉద్యమం సాగించే కర్తవ్యం మన అందరి పై ఉందని వివరించారు. కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొప్పర్తి రాంబాబు మాట్లాడుతూ ఈ నెల 27న విజయ వాడ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం నందు రాష్ట్ర సదస్సు జరుగుతుందని ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. అనంతరం జిల్లా కమిటీని ఎంపిక చేశారు.

19న ప్రతి గ్రామంలో స్వచ్ఛంధ్రా-స్వర్ణాంధ్ర

- కలెక్టర్ షణ్మోహన్ సగిలి

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లాలో ఈ నెల 19వ తేదీన ప్రతీ గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో స్వచ్ఛాంధ్రా-స్వర్ణాంధ్ర కార్యక్రమం సమర్థ వంతంగా నిర్వహించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయం నుంచి స్వచ్ఛాంధ్రా-స్వర్ణాంధ్ర కార్యక్రమం పై జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, మండల అభివృద్ధి అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ ప్రతి నెల 3వ శనివారం-స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది న్నారు. స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రాంకు సంబంధించి శుక్రవారం ప్రజలందరికీ తెలిసే విధంగా టాం టాం, మైక్ అనౌన్స్మెంట్లు చేయించి శనివారం రోజున ఏ కార్యక్ర మం ఏ ప్రదేశాలలో నిర్వహిచబడు తుందో తెలియజేసి అందరూ పాల్గొనేలా చూడాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ-వేస్టుకు స్టాల్ ద్వార సేకరణ చేస్తున్నట్లు ప్రజలందరికీ తెలియజేయాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో శుభ్రపచాలన్నారు. జిల్లాలోని అన్ని కళాశాలలు, పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు, పరిశ్రమలు, ఆర్టీసీ బస్టాండ్, మార్కెట్ యార్డు, రైతు బజార్లు, దేవాలయాలు, పర్యాటక ప్రాంతాలు, ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాలు, ప్రధాన కూడళ్లలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాల ద్వారా పర్యావరణానికి, ప్రజలకు కలిగే మేలు పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆయా శాఖల అధికారులు చేపట్టే ఈ కార్యక్రమాలను ఆన్ లైన్లో పొందు పరచాలన్నారు. వారు నిర్వహించే కార్యక్రమాలకు ఫోటోలు తీసి స్వచ్ఛాంధ్ర వెబ్ సైట్లో అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమాలపై రాష్ట్రస్థాయిలోనూ పర్యవేక్షణ ఉంటుందని వివరించారు. శ్రద్ధతో నిక్కచ్చిగా కార్యక్రమాలు నిర్వహించాలని పలు సూచనలు చేశారు. సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల తహశీల్దారు, మండల అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ నెల థీమ్.. ఈ వెస్ట్ మేనేజ్మెంట్ 4వ విడత "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర"

- జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన" స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రాం" నకు సంబంధించి ప్రతి నెల 3వ శనివారం-స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను ప్రజా ప్రతినిధుల, ప్రజల భాగస్వా మ్యం పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుం దని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా అధికారులకి ఎస్ ఎ ఎస్ ఎ కార్యక్రమం చేపట్టడం పై మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్తో కలిసి కలెక్టర్ సూచనలు చెయ్యడం జరిగింది. ప్రజలందరికీ తెలిసే విధంగా టాం టాం, మైక్ అనౌన్స్మెంట్ లు చేయించి శనివారం రోజున ఏఏ కార్యక్రమాలు ఏ ప్రదేశాలలో జరుగునో స్థానిక ప్రజాప్రతినిధులకీ తెలియజేసి ప్రజలందరి భాగస్వామ్యంతో అందరూ పాల్గొనే లాగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లా డుతూ, జిల్లాలో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో, సంస్థలలో నిరుపయోగంగా ఉన్న ఎలెక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి వాటిని ఉపయోగం లోనికి తీసుకొని రావడం పై దృష్టి సారించాలన్నారు. జిల్లాలో గుర్తించిన ఈ వెస్ట్ స్క్రాప్ డీలర్లు ద్వారా ఈ వ్యర్థాలు సరియైన విధానంలో పారవేయడం నిర్మూలన చర్యలు తీసుకొనడం చర్యలను చేపట్టాల్సి ఉందన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

ఎంపీడీవో రాంబాబు

విశాలాంధ్ర - కాజులూరు : కాకినాడ జిల్లా కాజులూరు మండల పరిధిలోని, మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని, ఇంజనీర్ అసిస్టెంట్లకు ఎంపీడీవో జే రాంబాబు సూచించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాంబాబు మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలతో గృహాలు జూన్ నెలలో జరగనున్న గృహప్రవేశాలకు పూర్తిస్థాయిలో నిర్మాణం చేసేలా కృషి చేయాలని, అదేవిధంగా గృహాలు నిర్మించుకునే ఎస్సీ, బీసీ వర్గాలకు రూ.50 వేలు, రూ.75 వేలు అదనంగా ఇవ్వడం పై లబ్ధిదారులకు అవగాహన కల్పించి, నిర్మాణాలు పూర్తి చేయాలని ఆయన తెలిపారు. హౌసింగ్ ఏఈ శ్రీనివాస్ మాట్లాడుతూ, మండల పరిధిలో నిర్మాణం కొనసాగుతున్న 86 గృహాలకు గాను, 1.71 లక్షల నిర్మాణదారులు ఆయా ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. 448 గృహాలు వివిధ దశల్లో ఉన్నాయని, మండలానికి 181 గృహాలు టార్గెట్ కాగా, 166 గృహాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

కార్మిక హక్కులను హరిస్తున్న మోదీ ప్రభుత్వం

విశాలాంధ్ర-ఏలూరు: ఎన్నో పోరాటాలు, ఉద్యమాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నాలుగు కార్మిక కోడ్లుగా మార్చి కార్మిక హక్కులను హరించి వేస్తుందని ఏఐటీయూసీ, సీపీఐ నాయకులు విమర్శించారు. స్థానిక కొత్తపేట గౌరీదేవి మందిరం వద్ద స్వాతంత్ర సమరయోధులు, ప్రముఖ కార్మిక నాయకులు, సీపీఐ నాయకులు పూడి అప్పలస్వామి 20వ వర్ధంతి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. పూడి అప్పలస్వామి స్మారక స్తూపం వద్ద సిపిఐ పతాకాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ఆవిష్కరించారు. అప్పలస్వామి విగ్రహానికి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, అప్పలస్వామి తనయుడు పూడి భాస్కర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఏఐటీయూసీ ఏలూరు జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే అధ్యక్షత వహించారు. ఏఐటీయూసీ, సీపీఐ నాయకులు, కార్యకర్తలు పూడి విగ్రహం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పూడి అప్పలస్వామి స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొన్న మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. దేశ స్వాతంత్ర్యానికి ముందు నుంచి ఏఐటీయూసీ నాయకత్వంలో అనేక పోరాటాలు చేసి భారతదేశ కార్మిక, ఉద్యోగ వర్గాలకు 44 చట్టాలను సాధించి పెట్టిన దానిలో అప్పలస్వామి పాత్ర కూడా ఉందన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏలూరు ఏరియా కార్యదర్శి ఎ. అప్పలరాజు, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి పుప్పాల కన్నబాబు, ఏఐటీయూసీ నాయకులు కడుపు కన్నయ్య, బట్టా మాణిక్యాలరావు, పోలా భాస్కర్, సీపీఐ నాయకులు పాల రామకృష్ణ, చింతల సూర్యనారాయణ, కొత్తల రాము, గేదెల నాగేశ్వరరావు, యర్రా వెంకటేశ్వర్లు, కనకం జగన్, బీకేఎంయూ నాయకులు బుగ్గల ప్రభాకర్, బేతా శంకర్ అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా నవీన్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - జగ్గంపేట : టీడీపీ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ పుట్టిన రోజు వేడుకలను గురువారం తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్య క్షులు అడబాల వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల లోని రామవరం గ్రామంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరావు మాట్లాడుతూ నవీన్ రాజకీయ జీవితం యువతకు ఆదర్శమని తన తండ్రి రాష్ట్రస్థాయి నాయకుడైనా సరే తను గ్రామ స్థాయి నుంచి రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారన్నారు. ఇర్రిపాక సర్పంచ్గా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, జగ్గంపేట జడ్పిటిసిగా, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్గా జిల్లానే అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. నీలం నాగులు, అడబాల అయ్యప్ప, గ్రామ పార్టీ అధ్యక్షుడు మండపాక పెద్దకాపు, అడపా చక్రరావు, మరుకుర్తి గంగాధర్, శాఖ వీర్రాజు మండపాక సత్యనారాయణ పాల్గొన్నారు.

పాము కాటు గురైన దావీదును పరామర్శ

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : మండలంలోని ధర్మవరం గ్రామానికి చెందిన నొక్కు దావీదు ఇటీవల పాము కాటు గురైన ఈ సందర్భంగా దావీదును పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని రూ.5వేలు ఆర్థిక సాయం అందజేసిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నేత, ఎంఎఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ముదునూరి మురళీ రాజు. ఆయన వెంట బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు, పోకనాటి వెంకటేశ్వరరావు, తూపాటి బాబ్జి, యళ్ల ఏసు, జువ్వల మునలయ్య, తోట భాస్కర్, అంబటి గణేష్, కుదుముల శ్రీను, వెంటిపల్లి చంద్రశేఖర్, జువ్వల రవి, గుడాల కన్నా, బైరా శ్రీనివాస్, దార నవీన్, దడాల సతీష్, జువ్వల రాజు తదితరులు పరామర్శించారు.